ANDHRA JYOTI, VIJAYAWADA Regd. No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఉదయం ★★★ Telephones : 74212, 74343

సంపుటి 15
సంచిక 86

విజయవాడ, సెప్టెంబరు 26, 1974 గురువారం

6 పేజీలు
25 పైసలు

123272

వంటింటిలో పాము

బొంబాయి, సెప్టెంబరు 25—ఉత్తర బొంబాయిలోని మహిమ్‌లో గల ఒక ఇంటిలో ఎనిమిది అడుగుల త్రాచుపామును పోలీసులు నిన్న కాల్చి చంపారు.

వంట ఇంటిలో డేవిడ్ క్రింద పామొకటి తయవిహ్వాల అయిన ఇంటి యజమానురాలు పోలీసులకు కబురు పంపించింది. త్రాడులతో పామును చంపడానికి చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో, సబ్ ఇన్‌స్పెక్టరు తన పిస్తోలు గల రివాల్వరుతో రెండుసార్లు కాల్చి ఆ త్రాచుపామును చంపివేశారు.

T. A. C. T.

ఖాతాదారులకు ముఖ్య ప్రకటన

అయ్యా,

మా వద్ద స్టాకు ఎరిమిలముగా వుండుటవలన ది. 5—10—74 న శేడీనాటికి మాకు చేరు ఆర్డరులను మాత్రమే తన్పరమ్ చేయగలము. కావున మా ఖాతాదారులు, హోల్‌సేల్ డీలర్లు ఈ విషయమును గమనించి తమ ఆర్డరులను పై శేడీలోపు మాకు చేరునట్లు పంపించ కోరుచున్నాము.

ఇట్లు,

T. A. C. T I. M. Co, Palakol.

శ్రీ పి. రంగారెడ్డికి ఆర్థిక, సమాచార శాఖలు:

మంత్రివర్గంలో ద్వితీయ స్థానం

కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం:

పాత మంత్రుల శాఖలలో కొద్ది మార్పులు

నెల రోజులలో తిరిగి మంత్రివర్గ విస్తరణ: శ్రీ వెంగళరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 25—

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా పదిమంది—ముగ్గురు క్యాబినెట్ హోదా, ఏడుగురు స్టేట్ హోదా—మంత్రులు నేడు రాజ భవన్ దర్బార్ హాలులో ప్రమాణస్వీకారం చేశారు.

నేడు ప్రమాణస్వీకారం చేసిన శ్రీ పిడతల రంగారెడ్డికి ఆర్థిక శాఖ కేటాయించడమేగాక, మంత్రివర్గంలో రెండవ స్థానం ఇచ్చారు.

రాజభవన్ దర్బార్ హాలులో కొత్త మంత్రులతో రాష్ట్ర గవర్నర్ శ్రీ అనంత శయనం దేశాయి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ఉత్సవానికి ముఖ్యమంత్రి హాజరైనారు.

కొత్తగా నేడు పదిమంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయడంతో రాష్ట్ర మంత్రిమండలిలో సభ్యుల సంఖ్య 16 నుంచి 26 కు పెరిగింది. వీరిలో 16 మంది క్యాబినెట్ మంత్రులు కాగా పదిమంది స్టేట్ మంత్రులు.

శ్రీ పిడతల రంగారెడ్డి తెలుగులో ప్రమాణ స్వీకారం చేయగా, శ్రీ అనిల్ బాషా ఉర్దూలో ప్రమాణ స్వీకారంచేశారు. మిగిలిన పదిమందీ మంత్రులు ఇంగ్లీషులో ప్రమాణ స్వీకారం చేశారు.

మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన వారిలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. ఓబుల్‌రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, రాష్ట్ర మంత్రులు, పలువురు ఎం.పి.లు, ఛీఫ్ విప్లు, ఉప్పో శాసనసభ్యులు ఉన్నారు.

ప్రేక్షకులతో కిక్కిరిసిన దర్బార్ హాల్

దర్బార్ హాల్ ప్రేక్షకులతో కిక్కిరిసి పోయింది. హైదరాబాద్, విజయవాడ, గుంటూరుమంచి కొత్త మంత్రుల అభిమానులు వేలాదిమంది ఈ ఉత్సవానికి హాజరైనారు.

దర్బార్‌హాల్ లోపల, వెలుపల కూడా బాగా రద్దీగావుంది. కొందరుమంది మంత్రులకు, ఎమ్మెల్యేలకు పూలదండలు వేసి రంగారావు మంత్రివర్గంలో ద్వితీయ స్థానం లభించడమేగాక ప్రధానమైన ఆర్థిక శాఖ కూడా ఇచ్చారు.

దీనితోపాటు ఇప్పటివరకు ఇబ్రహీం అలీ అన్సారీ నిర్వహిస్తున్న సమాచార, పబ్లిక్ రిలేషన్స్ శాఖను కూడా శ్రీ రంగారెడ్డికి కేటాయించారు.

మంత్రివర్గంలో ఇప్పటివరకు నాల్గవ స్థానంలో వున్న శ్రీ వి. జనారెడ్డి ఇప్పుడు మూడవ స్థానానికి వెళ్ళారు. అయన ఇక ముందుకూడా పరిశ్రమలశాఖనే నిర్వహిస్తారు.

పాత మంత్రులలో ఇద్దరి శాఖలలో మార్పులు

పోలీసులోయిన పునర్నిర్మాణంలో ఇద్దరు మంత్రులు అన్సారీ, అంజయ్యకు మంత్రిమండలి కొత్త శాఖలు కేటాయించారు.

శ్రీ అన్సారీకి అటవీ, వాస్తు కేటాయించగా శ్రీ ఎల్. అంజయ్యకు పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖలు అప్పగించారు.

శ్రీ అంజయ్యకు కార్మిక శాఖ

శ్రీ వి. వి. సంజీవయ్య మంత్రివర్గంలో కార్మిక శాఖను నిర్వహించిన శ్రీ టి. అంజయ్యకు ఇదే వారికి కార్మిక శాఖను కేటాయించారు. శ్రీ వి. సుబ్బారెడ్డికి మరొక శాఖ కేటాయించారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు హోం, పరిపాలన, హోం, ఆడిట్, లా, లాంగ్, జీఆర్ ఇరిగేషన్ శాఖలను నిర్వహిస్తారు.

శ్రీ జె. దామోదరం సంజీవయ్య సాధారణ పరిపాలన, హోం, ఆడిట్, లా, లాంగ్, జీఆర్ ఇరిగేషన్ శాఖలను నిర్వహిస్తారు.

శ్రీ కొత్త మంత్రులలో శ్రీ ఎం. వెంకటరెడ్డికి మైనర్ ఇరిగేషన్, శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ పి. మహేంద్రనాథ్‌కు పశుసంవర్ధక, శ్రీ ఎస్. వెంకట్రామిరెడ్డికి పశు సంబంధిత శాఖ, శ్రీ అనిఫ్ బాషాకు న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ, శ్రీ ఎస్. వెంకట్రామిరెడ్డికి పశు సంబంధిత శాఖ, శ్రీ అనిఫ్ బాషాకు న్యాయ,

(మిగతా 1 వ పేజీలో)

భుట్టో సింకియాంగ్ ఆగమనం

చైనా నాయకులతో చర్చలు

రావల్పిండి, సెప్టెంబర్ 25— పాకిస్తాన్ ప్రధాన మంత్రి శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో నిన్న సింకియాంగ్‌లో ప్రొఫెసర్ ఉలిఖరీ, రాజకీయ నాయకులను కలుసుకున్నారని పాకిస్తాన్ ప్రెస్ ఇంటర్నేషనల్ న్యూస్ ఏజెన్సీ తెలియచేసింది.

ఇస్లామాబాద్‌కు 560 కిలోమీటర్ల దూరంలో వున్న గిల్‌గిట్‌కు శ్రీ భుట్టో విమానంలో వెళ్ళి, అక్కడినుంచి సరిహద్దులు దాటి సింకియాంగ్ వెళ్ళినట్టు అన్సార్ ఏజెన్సీ పేర్కొన్నది.

అయితే, సింకియాంగ్ ఏమి చేస్తున్నదో వెల్లడికాలేదు.

రాష్ట్ర పురోగతికి పారిశ్రామిక శాంతి

సూరత కార్మిక మంత్రి శ్రీ అంజయ్య అభిభాషణ

హైదరాబాద్, సెప్టెంబర్ 25—రాష్ట్రం అభివృద్ధి చెందడానికి పారిశ్రామిక శాంతి అవసరమని కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య నొక్కి వక్కాణించారు.

కార్మికశాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన పదునాలుగు రోజులలో రాష్ట్రంలోని కార్మికులు, యాజమాన్యాలు, ప్రభుత్వం, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఇంజనీర్లు, ఆస్పత్రులలోని సిబ్బంది, ఇతర వర్గాలవారితో తాను జరిపిన చర్చలు ఫలప్రదమైనవని ఆయన చెప్పారు.

శ్రీ అంజయ్య కేంద్ర ఉపమంత్రులు శ్రీ వి. వెంకటస్వామి, శ్రీ జగజీవన్ రామ్, కాంగ్రెస్ నాయకులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి, శ్రీ జి. వెంకటస్వామి, శ్రీ ఎం. సత్యనారాయణరావు, శ్రీ ఎస్. బి. చవాన్, శ్రీ ఎస్. నిజలింగప్ప, శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ ఎ. కె. సేన్, శ్రీ ఎస్. ఎ. డాంగే, శ్రీ ఎస్. ఎం. జోషి, శ్రీ ఎ. బి. వాజపేయి, శ్రీ ఎల్. కె. అడ్వాణీ, శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి, శ్రీ ఎస్. ఎం. చవాన్, శ్రీ ఎ. ఆర్. అంతులే, శ్రీ ఎ. పి. జైన్, శ్రీ ఎ. సి. జోషి, శ్రీ ఎ. ఎం. ఖాన్, శ్రీ ఎ. ఎం. ఖాన్, శ్రీ ఎ. ఎం. ఖాన్ తదితరులతో సమావేశమైనట్టు తెలిపారు.

1200 అమెరికా డాలర్ల స్వాధీనం

హైదరాబాద్‌లో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 25— కోకా కోలా కంపెనీకి చెందిన కృష్ణా బాట్లింగ్ కంపెనీ డైరెక్టర్ సర్దార్ హర్బన్‌సింగ్ కారులోంచి పరదేశ మారకం ఉల్లంఘనలను అమలుజరిపే అధికారులు 1200 అమెరికా డాలర్లు నేటి సాయంత్రం స్వాధీనపరచుకొన్నారు. పటుంబజార్‌లో కలసి ఢిల్లీ వెళుతున్నప్పుడు అధికారులు డాలర్లను కారునుంచి స్వాధీనపరచుకొన్నారు.

బషీర్‌బాగ్ సెంటర్‌లో ఈ కారును ఇన్‌స్పెక్టరు శ్రీరాములు (నేటి నేర పరిశోధకశాఖ) పట్టుకొని, కేంద్ర అధికారులకు అప్పగించారు. విదేశీ మారక ద్రవ్యం నిబంధనల కింద అమెరికా డాలర్లను స్వాధీనపరచుకొన్నారు.

శ్రీ కేవల్ సింగ్‌తో శ్రీ రంగోత్రా చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25—ఇటీవలి ఇండియా నుంచి మొన్న ఇక్కడికి వచ్చిన నేపాల్‌లో భారత రాయబారి శ్రీ ఎం. కె. రంగోత్రా నిన్న భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ కేవల్ సింగ్‌ను కలుసుకొని నేపాల్ పరిణామాలపై ఇటీవల బట్మండూలో జరిగిన ఇండియా వ్యతిరేక ప్రదర్శనల గురించి వివరించారు.

నదిలో పడవ మునిగి అయిదుగురి గల్లంతు

పాట్నా, సెప్టెంబరు 25—కుర్తా గ్రామం లోని రాజేపూర్ గ్రామం సమీపంలో నిన్న నదిలో నిన్న పడవ మునిగిపోగా ఒక మహిళతో సహా అయిదుగురు మరణించినట్టు యువజన కాంగ్రెసు నాయకుడు శ్రీ బుంద్రికా ప్రసాద్ యాదవ్ నిన్న ఇక్కడ చెప్పారు.

లోకం తీరు

"పిచ్చోడా నీ యోగ్యత నీకీ ఒకటే మంత్రం అన్నట్టు స్మగ్లర్లకీ, బాజ్‌పాయిగారికీ కూడా మీసా చట్టమేనా?"

పారిశ్రామిక సంస్థల లైసెన్సు రుసుం పదిరెట్లు హెచ్చింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25— పారిశ్రామిక సంస్థల లైసెన్సు రుసుము అక్టోబరు 1 వ తేదీనుంచి పది రెట్లు పెంచనున్నట్టు కేంద్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

పారిశ్రామిక లైసెన్సుల కోసం దరఖాస్తులు పెట్టుకొనే వారు ఇకనుంచి అయిదు వందల రూపాయలకు ప్రైజరీ చలానాలు సమర్పించవలసి వుంటుంది. ఇప్పటి వరకు ఇది 50 రూపాయలు మాత్రమే.

కేంద్ర ప్రభుత్వం నేడు ఈ క్రింది పత్రికా ప్రకటన విడుదల చేసింది :

1951 లో పారిశ్రామిక అభివృద్ధి రెగ్యులేషన్ చట్టం అమలులోకి వచ్చినప్పటి నుంచి ఈ రుసుం మారలేదు. ఇప్పుడు వ్యయం పెరిగిన దృష్ట్యాను, పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక సెక్రటేరియట్ ఏర్పాటు చేసిన దృష్ట్యాను ఈ రుసుం పెంచవలసి వచ్చింది.

పారిశ్రామిక యూనిట్లు లైసెన్సింగ్ నుంచి మినహాయింపుకు ప్రభుత్వం గణనీయంగా సడలించినట్టు కూడా ఆ ఎత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విధానం ప్రకారం ఒక కోటివరకు పెట్టుబడిగల పరిశ్రమలను దీని నుంచి మినహాయిస్తారు.

కొన్ని వస్తువులను లోబడి చిన్న పారిశ్రామికులు సైజు సంవత్సరాలలో లైసెన్సులు పొందవలసిన అవసరంలేదు.

తమిళనాడులో మరిఐదుగురి పెద్ద స్మగ్లర్ల అరెస్టు

మద్రాసు, సెప్టెంబరు 25—తమిళనాడులోని వివిధ ప్రాంతాలలో నేడు పోలీసులు దాడి జరిపి మరి అయిదు మంది ప్రముఖ స్మగ్లర్లను అరెస్టుచేశారు.

అరెస్టయిన వారు అబ్దుల్ హమీద్ (కడలూరు), పాండియన్ (కాదెరి సేరు), జె. నాగేంద్రన్ (కోయంబత్తూరు) ఈ అయిదుగురి అరెస్టుతో తమిళనాడులో అరెస్టయిన స్మగ్లర్ల సంఖ్య ఇప్పటికి పదకొండుకు చేరుకుంది.

జె. నాగేంద్రన్‌ను పోలీసులు గురువారం తెల్లవారుజామున అరెస్టుచేసి నే డిక్కడకు తీసుకు వచ్చారు.

స్మగ్లర్లకోసం నిన్నటి నుంచి గాలింపు ప్రారంభం కాగానే నాగేంద్రన్ అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడని పోలీసులు తెలియజేశారు. ఎలాగైనేమి అతనిని గత రాత్రి తిరుచ్చిలో పట్టుకున్నారు.

40 ఏళ్ళ వయస్కుడగు కోయంబత్తూరు వెండు నాగేంద్రన్ అలవాటుపడిన స్మగ్లర్ అని పోలీసులు చెప్పారు. ఇతడు అస్సాంలో కోయంబత్తూరులో "మిసా" క్రింద అరెస్టయినవారి సంఖ్య [illegible] చేయబడింది.

ఇథియోపియా ఆరోగ్యం

బొంబాయి, సెప్టెంబర్ 25—బొంబాయి మహానగరంలోని కార్డినూకేర్ యూనిట్‌లో ఎక్కిన పొందబడుతున్న ప్రముఖ స్మగ్లరు ఇథియోపియా ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమం

హైదరాబాద్‌లో కంట్రోల్ వస్తువుల అమ్మకం

హైదరాబాద్, సెప్టెంబర్ 25—కంట్రోల్ ధరలకు అమ్మడానికి ఎనిమిదిలక్షల రూపాయలు విలువగల వస్త్రాలను సెంట్రల్ కోఆపరేటివ్ స్టోర్సు వివిధ బజార్లలోకి, చిల్లర అమ్మకం దుకాణాలకు సరఫరా చేసింది. స్వాధీనం చేసుకున్న సరుకులు కూడా అదుకాణాలలో అమ్ముతారు.

రాష్ట్రపతి ఎన్నికలు

ఇండియా ఆరోగ్యం

బొంబాయి, సెప్టెంబర్ 25—ఇండియా ఆరోగ్యం పరిస్థితి ఇంకా విషమంగానే వుందని ఆ దేశ ప్రధాన మంత్రి శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో నిన్న ఇక్కడ తెలిపారు.

బొంబాయిలో 8 తులాల బంగారం, 5 లక్షల కరెన్సీ స్వాధీనం

బొంబాయి, సెప్టెంబర్ 25— రాడికి పన్ను శాఖ అధికారులు నిన్న దక్షిణ బొంబాయిలోని ఒక వర్తకుని ఇంటి నుంచి పదిమంది తులాల బంగారం, అయిదు లక్షల రూపాయల కరెన్సీ, హుండీలు, ఇతర ఆస్తులంటకరమైన పత్రాలు స్వాధీనం చేసుకున్నారు.

ప్రకటిత నేరస్తులు

యూపీఏపీలో ఏడో అప్పీలుకు తీసుకువచ్చిన స్మగ్లర్లను పట్టుకొనే నిమిత్తం వారిని 'ప్రకటిత నేరస్తులు'గా నిర్ణయించాలని అధికారులు మేజిస్ట్రేటు అధికార పత్రాలు నిన్న ఇక్కడ తెలిపారు.

"అంతే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ అభిప్రాయం కోసం రాష్ట్ర అధికారులు చేరి చూస్తున్నారు.

ఆంతరంగిక భద్రత చట్టం క్రింద అరెస్టయిన స్మగ్లర్లు, ఆరు డిటెన్షన్ సహాయకం అప్పీలుకోసం ప్రభుత్వం నిన్న ఇక్కడ తెలిపింది.

ఈ అప్పీలు ఎలా నిన్న రాత్రి పద్దు మెజారిటీతో ఆమోదించింది.

వాటర్‌గేట్ టేప్పుకు రక్షణ

కీలక సెనేట్ కమిటీ ఆమోదం

వాషింగ్టన్, సెప్టెంబర్ 25— వాటర్‌గేట్ వ్యవహారంలో టేప్పును స్వాధీనంచేసుకొనడానికి, లేదా వాటిని రూపుమాపడానికి నిక్సన్‌కు అవకాశం కల్పించకుండా చేసే బిల్లును ప్రతిపక్ష వ్యవహారాల సెనెట్ కమిటీ నిన్న ఏకగ్రీవంగా ఆమోదించింది.

హౌజ్ ప్రెసిడెంట్ నిక్సన్ ప్రెసిడెంట్ బోర్డ్ మధ్య అవగాహన ఈ బిల్లువల్ల రద్దు అవుతుంది.

నిక్సన్ ప్రెసిడెంట్‌గా వున్న పుడు ఆయన జరిపిన సంభాషణల టేపులను ప్రతిపక్షం వారిగా స్వాధీనం చేసికోవడానికి కాంగ్రెసు ఆమోదం లేకుండా కాపాడే అవకాశం ఈ బిల్లువల్ల లభిస్తుంది.

వాషింగ్టన్, సెప్టెంబర్ 25— సెప్టెంబరు నెలలో దక్షిణ వియత్నాంలోని [illegible] ఉద్యోగులు [illegible] ఉద్యోగులు [illegible] ఎన్నికలు [illegible] ఎన్నికలు [illegible] ఎన్నికల

1974 సెప్టెంబర్ 26 గురువారం	1974 సెప్టెంబర్ 27 శుక్రవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర నిజ భా. శుద్ధ దశమి: ఉ॥ 8-07 ఉత్తరాషాఢ: ఉ॥8-59 వర్జ్యం: మ॥ 1-24 నుంచి 3-10 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర నిజ భా. శుద్ధ ఏకాదశి: ఉ॥ 8-08 శ్రావణం: మ॥ 11-23 వర్జ్యం: మ॥ 3-58 నుంచి 5-44 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

అభినందనీయమే, కాని....

దేశంలో పేరుమోసిన దొంగ రవాణా వ్యాపారస్తులను ప్రభుత్వం పరవనగా అరెస్టు చేస్తున్నది. ఈ అరెస్టులకు, అరెస్టు అవుతున్న వారికి మంచి ప్రచార మిస్తున్నది.

ఏదైనా మంచి పని అసలు జరగకపోవడంకంటె ఆలస్యంగా జరగడమైనా సంతోషించవలసిందే. కాని, ప్రతిదినం జరుగుతున్న ఈ అరెస్టుల సందర్భంలో, అరెస్టు అవుతున్నవారి పేర్లు, వారి అక్రమ కార్యకలాపాల చిత్ర విచిత్ర వివరాలు వింటున్న సందర్భంలో ప్రతివారి మనస్సులో మెదిలే ప్రశ్నలు ఇవి:

ఇన్నేళ్లుగా ప్రభుత్వం వీరిపట్ల ఎందుకు ఔదాసీన్యం వహించింది? కడచిన పాతికేళ్లుగా ఈ వ్యాపారం అవిచ్ఛిన్నంగా, దిన దినాభివృద్ధిగా కొనసాగడం లేదా? దీనివల్ల దేశానికి కొన్ని వందల కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యం, ప్రభుత్వానికి ఎంతో ఆదాయం నష్టం కావడం లేదా? ఒకనాటి గరీబులు మరునాటికి నవాబులై అక్రమ ధనాన్ని భోగుచేయడం లేదా? వారి అక్రమ ధనార్జన ఇన్వెస్టిగేషన్‌కు తోహదం చేయడ లేదా? ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతికి కూడా అది తోహదం కాలేదా? ప్రభుత్వం తన ఆదాయ నష్టాన్ని భర్తీ చేసుకొనడానికి పన్నులను పెంచి ప్రజలపై భారాన్ని అధికం చేయలేదా? దొంగ రవాణా వ్యాపారస్తుల సంఘంలో పేరు ప్రతిష్ఠలు సంపాదించి పెద్దమనుషులుగా చెల్లుతున్నందునో ఏమో, వారిని చూచి చూడనట్టుగా వూరుకోవడంవల్ల మన సమాజ జీవితంలో నీతి నిజాయితీలకు, చట్టాలకు విలువ సన్నగిల్లలేదా?

ఈ అనర్థాలన్నింటిని మన ప్రభుత్వం ఎందుకు ఇంతకాలం సహించింది? వారం పది రోజుల క్రిందట జారీచేసిన ఆర్డినెన్సును బోలినదాన్ని ఇంతకుముందే ఎన్నడో ఎందుకు చేయలేదు?

ఇప్పటికైనా, ప్రభుత్వంలో కదలిక రావడం హర్షించవలసిన విషయమే. కాని, ఇది ఏతో ఆరంభ శూరత్వంగా మిగిలిపోదు గదా అన్న సందేహం కలుగుతున్నది. ఇప్పుడు అరెస్టు అవుతున్నవా రందరు "అగ్రశ్రేణి" కి చెందిన దొంగరవాణా వ్యాపారస్తులు. వీరిని నిర్బంధంలోనికి తీసుకున్నంత మాత్రాన ఈ అక్రమ వ్యాపారం ఆగిపోనున్నదా? ఈవ్యాపారం సాగించే పెద్ద, చిన్న ముఠాలతో పాటు, దొంగరవాణా వస్తువులను విక్రయించే వారిపై, కొనుగోలు చేసేవారిపై కూడా ధర్యాలు గైకొన్నప్పుడే ప్రభుత్వం తలపెట్టిన ఉద్యమం సఫలమవుతుంది. ఇది ఏ కొలది వారాలలోనో పూర్తికాగల పని కూడా కాదు. పోయినపొడుగున ప్రభుత్వం అప్రమత్తంగా వున్నప్పుడే అది సఫలమవుతుంది.

ఇంతేకాదు. ఈ వ్యాపారం ఇంత భారీ యెత్తున, ఇన్నాళ్లు కొనసాగుతూ వుండడానికి ప్రభుత్వ యంత్రాంగంలో కూడా లొసుగులు వుండివుండాలి. వివిధ స్థాయిలలో అధికార యంత్రాంగం అక్రమ వ్యాపారస్తులకు తోడ్పడుతూ వుండివుండాలి. ఈ అవినీతిని ఇకనయం చేయడానికి కూడా ప్రభుత్వం దృఢ చర్యలు గైకొనాలి. ఇవన్నీ జరగనిదే ప్రభుత్వం ప్రస్తుతం చేపట్టిన చర్యలపట్ల ప్రజలకు పూర్తి నమ్మకం కలగబోదు.

పనులపట్ల ఇద్దరు కొత్తమంత్రుల శ్రద్ధ

హైదరాబాద్, సెప్టెంబర్ 25—పదవీ ప్రమాణం స్వీకరించిన తక్షణమే కొత్త మంత్రులలో ఇద్దరు శ్రీ పిడతల రంగారెడ్డి, శ్రీ పి. సినారెడ్డి నవిధులయానికి వెళ్ళి అధికార కార్యక్రమాలను ప్రారంభించారు.

పబ్లిక్ వర్క్స్ శాఖలో గిలంలోవున్న పంతులు కార్యాలయంలో వాడిన పనుతని శ్రీ పి. రంగారెడ్డి, ప్లాన్డీయ నూరల రామచంద్రారెడ్డి గదిని శ్రీ పి. నరసారెడ్డి ఆక్రమించుకున్నారు

మంత్రులకు అధికారికంగా ఇంకా గదులు కేటాయించలేదు. ఒకటి, రెండు రోజులలో ఎవరికి గది ఇవ్వాలో ముఖ్యమంత్రి నిర్ణయించవలసి వుంది.

శాంతిసాధనలో ఇండియా కృషికి రుమేనియా హర్షం

బుఖారెస్ట్‌నుంచి వచ్చిన శ్రీ బరువా వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— పాకిస్తాన్‌తో హామీలు సంబంధంలో ఏర్పాటైన త్రైపాక్షిక ఇండియా చేస్తున్న కృషికి రుమేనియా కొనియాడినట్టు పెట్రోలియం వ్యవహారాల మంత్రి శ్రీ డి. కె. బరువా నేడు ప్రకటించారు.

ఇండో-ఇరానియన్ సంయుక్త సంఘం ప్రతిమ సమావేశానికి హాజరైన అనంతరం ఆయన నేడిక్కడకు తిరిగి వచ్చారు.

పైజ్ఞానిక, శాస్త్రీయ రంగాలలో పరస్పర సహకారానికి గల అవకాశాలను కనుగొనే నిమిత్తం శ్రీ బరువా ఆ కమిటికి హాజరైనారు.

శ్రీ బరువా బుఖారెస్టులో వున్నపుడు ప్రెసిడెంట్ నికోలాసియాస్కూ, ప్రధాన మంత్రి మనేయామనెస్కోలతో చర్చలు జరిపారు.

విమానాశ్రయంలో విలేకరులు జరిపిన ఇంటర్వ్యూలో శ్రీ బరువా మాట్లాడుతూ భారత ఉపఖండంలో శాంతి ఏర్పడినందుకు రుమేనియా ప్రెసిడెంట్, ప్రధాన మంత్రి హర్షం తెలియజేశారని అన్నారు.

ఉభయదేశాల మధ్య ఆర్థిక సహకారం, అభివృద్ధి సాధనకు జరుగుతున్న కృషిపట్ల వారిరువురు సంతృప్తిని వ్యక్తంచేశారని కూడా శ్రీ బరువా అన్నారు.

1958 మొదటిసారిగా ఇండియా, రుమేనియాలు పెట్రోలియం శుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పినాయి.

రుమేనియా ప్రెసిడెంట్, ప్రధాన మంత్రి కొత్త రంగంలో పరస్పర సహకారాన్ని పటిష్ఠంచేసుకొనాలన్న ఆకాంక్షను కూడా వారిరువురు వ్యక్తం చేసినట్టు శ్రీ బరువా వెల్లడిచేశారు.

పెట్రోలియం సంక్షోభం విషయంలో ఇండియా ఎదుర్కొంటున్న సమస్యలపట్ల ప్రధాన మంత్రి అందోళన కనబర్చారని, సమస్యలను పరిష్కరించడానికి ఇండియా గైకొంటున్న చర్యలను తెలుసుకొన గోరినట్టు కూడా మంత్రి శ్రీ బరువా పేర్కొన్నారు.

రుమేనియాపట్ల కొన్ని పుష్కలంగా వున్నదని ఇండియా పెట్రోలు పైన ఆధారపడడంకంటె కొన్నపైన ఆధారపడడం మంచిదని కూడా రుమేనియా ప్రధానివెల్లడి చేశారు.

తీవ్రమైన రెండు జౌళి మిల్లులు

తిరిగి అప్పగించాలని సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— మూసివేసిన జౌళి మిల్లుల జాతీయకరణ ఆర్డినెన్స్ ద్వారా స్వాధీనపర్చుకొన్న పానిపట్, బరార్‌లలోని జౌళి మిల్లులను తిరిగి అప్పగించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

ప్రభుత్వ సంస్థ అయిన పారిశ్రామిక ఆర్థిక సహాయక సంస్థ నుంచి కొనుగోలు తీసుకొని ఆ మిల్లులను నడుపుతున్న పిటిషనర్ రిట్‌ను నడిపేందుకు రిసీవర్‌ను నియమించాలని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది.

ఆర్డినెన్స్‌పై రిట్

స్టే మంజూరుకు సుప్రీంకోరు తిరస్కృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25—మూసివేసిన జౌళి మిల్లుల జాతీయకరణకు రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్స్ ను సవాలుచేస్తూ వచ్చిన రిట్‌ను సుప్రీం కోర్టు విస్తృత విచారణకు స్వీకరించింది.

జస్టిస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన రాజ్యాంగ వ్యవహారాల ధర్మాసనం రిట్‌ను స్వీకరించింది. అయితే, పిటిషనర్ లక్షిపూర్ న్యాయవాది కోరిన మేరకు స్టేగాని, ఇంజక్షన్‌గాని జారీచేయడానికి నిరాకరించారు.

ఆర్డినెన్స్ 1974 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి అమలులోకి వచ్చింది.

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం

మణిపూర్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఖుదరోరేంద్రసింగ్ నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

పెరుగుతున్న పడుపు వృత్తిలో వున్న స్త్రీల దుస్థితి

విశాఖ మహానగరంలో ఎన్నో కారణాలు స్వలాభాన్వేషణ ప్రజలలో దైవభక్తికి మాత్రం కొరవలేదు. ఆర్థికంగా ప్రజలు ఎంత మెరకపడినా వారైనా దైవ కార్యకలాపాలకు మాత్రం వెనుకాడరు. వారి సంవాదనలో కొంత భగవత్కార్యక్రమాలకు ఖర్చు చేయడం పరిపాటి. పోలేరమ్మ జాతర, ఎల్లమ్మజాతర, తోగలమ్మజాతర, పోలమ్మ జాతర మున్నగునవి సామాన్య ప్రజల పండుగలు.

ఈ దినాలలో కూలినాలి చేసుకునే ప్రజల దగ్గరనుంచి అఫీసులలో పనిచేసే వారివరకు ఈ జాతరలలో పాల్గొని ఆనందపరవశులౌతారు. వీటన్నిటికంటే గణపతి ఉత్సవాలను ఇటీవల మితిలేని ఎచ్చుతనంతో విశాఖ ప్రజలు జరుపుకున్నారు. ఏ వీధిలో చూసినా గణపతి పూజ, నీనీ రికార్డుల సంగీతంతో చెవులు హోరుమ్రోగిపోతున్నాయి. వీటికి తోడు ప్రతిదినం నాదకాలు, నాటికలు, రికార్డింగ్ డ్యాన్సులు, హరికథలు మున్నగు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలు ఉత్సాహంగా గణపతిని కొలుస్తుంటారు. గణపతి ఉత్సవాల అనంతరం బొజ్జ గణపతిని మేళ, తాళాలతో ఊరేగించి, సముద్రంలోగాని, తటాకాలలోగాని కలుపుతారు. దైవ కార్యకలాపాలలో చూపే ఉత్సాహం, నేడు, తోటి మానవుల దాగుగురించి కూడా చూపితే, సమాజం మరింత మెరుగుకు పోదా!

సమాజంలో అట్టడుగునవున్న జనం, బలహీనవర్గాలవారు, ఇతర జనాభా సంక్షేమానికు సంఘాలున్నాయి. కొంత కృషి జరుగుతున్నది. కాని, సంఘంలో ఏమాత్రం గౌరవం పొందని, దుర్భర జీవితం గడుపుతున్న వ్యభిచారిణులను గురించి పట్టించుకుని, వారిని సంస్కరించడానికి మాత్రం కృషి జరగుచున్నట్టు ఎక్కడా కనిపించడం లేదు. పరిస్థితుల ప్రభావంవల్ల, ఆర్థికబాధల వల్ల, మరికొన్ని ఇంట సాంఘిక ఒత్తిడుల వల్ల కాబోలు ఈ వ్యభిచార వృత్తికి చెందిన మహిళలు దేశంలో లక్షలకు పైగా వున్నారు.

ఇటీవల జరిపిన ఒక అధికార సర్వేలో అభివృద్ధి చెందుతున్న విశాఖ మహా నగరంలో, సుమారు 1400 మంది వ్యభిచారిణులు, సుమారు 80 అధికార, అనధికార గృహాలలో (లాడ్జీలలోను, రహస్యంగా కొన్ని ఇళ్ళలోను) వ్యభిచార వృత్తి సాగిస్తున్నట్టు వెల్లడయింది. వీరంటే ఇంచుమించు అందరూ గ్రామీణప్రాంతాలలో, ఇళ్ళలో తమ వృత్తి సాగిస్తున్నట్టుతేలింది.

విశాఖ డైరీ

వీరిలో ఇంచుమించు అందరు హైస్కూలు విద్యకు లోపు చదివినవారేనని, మధ్యతరగతి, క్రింది తరగతులకు చెందిన వారని తెలిసింది. ఈ వ్యభిచారిణులకు సంపాదనలో వాటాలు పలు రకాలుగా వుంటాయని తేలింది.

ఒక మోస్తరుగా వున్న లాడ్జింగులలో వ్యభిచార వృత్తి సాగించేవాటా మొదటి రకంగా పరిగణింపబడతారట. వీరికి విటుని నుంచి వచ్చిన సంపాదనలో సగభాగం ముడుతుందట. మిగతా సగం వాటాంబున్న లాడ్జి యజమానికి చెందుతుందని, వ్యభిచారిణులకు వచ్చే సగంలో, తోజనం, వున్నగు సదుపాయాలు చూచుకోవలసివుంటుందని కూడా తేలింది.

ఇక, రెండు మూడు రకాలకు చెందినవారని వారు తమ సంపాదనలో సగానికిపైగా లాడ్జి యజమానులకు చెల్లించవలసి వస్తుందని సర్వేలో తేలింది. వీరికి ఆదాయం లేనప్పుడు, వీరిని చేరదీసి వ్యాపారం సాగిస్తున్న యజమానులు అప్పు ఇస్తూవుంటారని కూడా తెలిసింది. సాధారణంగా వ్యభిచారిణులు, వ్యభిచార గృహానికి మొదట చేరినప్పుడు, యజమాని అప్పుయిస్తాడని, తన అప్పును తీర్చిన పిదప మాత్రమే ఒక వ్యభిచార గృహంనుంచి మరొక వ్యభిచార గృహానికి మారడానికి వీలుంటుందని తెలిసింది.

సాధారణంగా రాష్ట్ర సచివ పట్టణాలలో అనధికారికంగా నడిచే వ్యభిచార గృహాలలోని వ్యభిచారిణులు ఇంగ్లీషు, హిందీ, తెలుగు భాషలు స్థూలంగా మాట్లాడగలరని కూడా సర్వేలో తెలియవచ్చింది. ఇలాంటి కోవకు చెందినవారు ఉన్నత కుటుంబాలలో కలహాలవల్ల, భర్తలతో పోరాటాలవల్ల, పనిచేస్తున్న ఆఫీసులో వుండడానికి యిష్టం లేక వ్యభిచార వృత్తిలో దిగినట్టు తెలిసింది.

సమాజంలో ఇతర వర్గాల ప్రజలు ఏవిధంగున్నా, ఎంత సంపాదన వ్యభిచార వృత్తిలో ఆర్జించినా, చివరకు మిగిలేది సున్నా. మానజీవితాలు బూజుపట్టిన అరటి పండ్లులాంటివని దాదాపు అన్నిరకాల వ్యభిచారిణులు అన్నట్టు సర్వేలో వెల్లడైనది.

ఇలాంటి దుర్భరజీవితం గడుపుతూ, ఇంచుమించు సమాజం నుంచి వెలివేయబడి, చులకనగా చూడబడుతున్న వ్యభిచార వృత్తికి చెందిన మహిళలను సంస్కరించే సంఘసంస్కర్తలు ముందుకురారేం? వస్తారు తమ సంపాదనలో సగానికిపైగా లాడ్జి యజమానులకు చెల్లించవలసి వస్తుందని అడిగాము.

—టి ఎస్

జనవాక్యం

రాయలసీమ "వెనుకబడినతనం"

రాయలసీమ పారిశ్రామిక అభివృద్ధి పనిని ప్రారంభిస్తూ, దారి పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ రాయలసీమ వెనుకబడినవానికి ప్రాంత ప్రజల "మనస్థితి" కారణమని చెప్పినట్టు తెలుస్తున్నది. రాయలసీమ ప్రజల చైతన్యలోపం ఎత్తిచూపిన శ్రీ పాయ్‌కు కృతజ్ఞతలు. ప్రాంత జనాభాలో 80 శాతం మంది నిరక్షరాస్యులుగాను, చాలామంది జీవనస్థాయి అత్యంత హీనస్థితిలోను వున్నప్పుడు వారికి రాయలసీమ పనిజ, అటవీ, పారిశ్రామిక సంపదపట్ల గురించి తెలుస్తుందని భావించలేము. ప్రాంత ప్రజలు అక్షరంగాను, మానసికంగా వెనుకబడి వుండవచ్చు. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు, ఇతర ఉన్నతస్థానాలలో వున్నవారు ప్రాంత అభివృద్ధికి కృషి చేయడానికి ఏ "వెనుకబడినతనం" కారణమైంది? రాయలసీమను అభివృద్ధి చేయవలసిన, ముఖ్యంగా పారిశ్రామికంగా అభివృద్ధిచేయవలసిన అవసరాన్ని విడిచి పరిపాలన కాలంనుంచి పెక్కు కమిషన్లు నొక్కిచెప్పలేదా? స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నో రాజకీయ పర్యవసానాలు జరిగినా చెప్పుకోదగిన పరిణామం కనబడలేదు. రాయలసీమలో లభించే అనిజసంపదను గురించి ఒక ప్రత్యేక హోరెత్తేట్టు వింటూనేవున్నాము. నిధులను గురించి ఒత్తిడి సమగ్రసర్వే అయినా జరిగిందా?

ప్రభుత్వం నిజంగా రాయలసీమ పారిశ్రామికాభివృద్ధికి కట్టుబడివుంటే, ఈ కింద పేర్కొన్న విషయాలు సమయోచితంగా పరిశీలించాలి.

(1) పరిశ్రమల స్థాపనకు కావలసిన ప్రాథమిక అవసరాలు త్వరితంగా అభివృద్ధిచేయడానికి, పారిశ్రామికీకరణ మేరపరచడానికి మాస్టర్ ప్లాన్ ఆధారంగా సమగ్ర కార్యక్రమం రూపొందించి అచ్చితంగా అమలు చేయాలి. నిధుల కొరత ఇందుకు అడ్డు రాకూడదు. ఇందుకుగాను ప్రత్యేక సహాయానికై కేంద్రానికి విజ్ఞప్తి చేయాలి. ప్రపంచ బ్యాంకు వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి సహాయం కోరాలి. రాయలసీమ సహాయ-యుక్తాలు సేకరించడానికి రిజర్వు బ్యాంకు నుంచి అనుమతి కోరాలి. (2) స్థానిక వనరులను అనుగుణమైన పరిశ్రమలకు ఈ ప్రాంతానికి మళ్ళించాలి. (3) ఆలస్యానికి, చికాకుకు, ఖర్చుకు కారణమయే పద్ధతులను సవరించి ప్రత్యేక ప్రోత్సాహక చర్యలు ప్రకటించాలి. పరిశ్రమల శాఖ పరిస్థితి బాధ్యతలు స్వీకరించి ప్రధానపాత్ర వహించేటట్టు చూడాలి.

(4) రాయలసీమ ప్రధానిక, అభివృద్ధి మండలి పబ్లిక్ రంగంలో మరింత పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంద్వారా కేంద్రంపై వత్తిడి తేవాలి. రాష్ట్రంలో పారిశ్రామికీకరణకు ఏర్పడిన వివిధ కార్పొరేషన్లు ఈ ప్రాంతం విషయంలో తమ విధులు సత్వరంగా నిర్వర్తించేట్లు చూడాలి.

ఒక ప్రత్యేక నివేదికలు, విపోర్టులు, ఉద్ఘాటనలు, వాగ్దానాలతో దస్త్రాలు నిండిపోగా, రాయలసీమ చరిత్ర భంగపడిన ఆశల పట్టికగానే మిగిలిపోయింది 'మానసికమైన వెనుకబడినతనం 'ఆర్థికమైన వెనుకబడినతనంతోముడివడి వుంటుంది.

ఇప్పటికప్పుడు దానినిమార్చలేము. ప్రజాప్రతినిధులు, ఎన్నికయిన ప్రభుత్వాలు, సంస్థలు అభివృద్ధి కార్యక్రమాల విషయాలు దృష్టిగుణ్ణి ఉత్తేజితమైనదిగా రాష్ట్ర సాహిత్య అకాడమీ నిర్ణయించి 1110 రూపాయలు బహుమతి ప్రకటించింది.

సభలు—సమావేశాలు

విజయవాడ, సెప్టెంబర్ 25— "ఎమర్జెన్సీ ప్రకటనలో ఉత్పత్తిపట్ల జాగరూకత" అన్న అంశంపై ఈ నెల 26 వ తేదీన సోనోవిజన్ హాలులో ఆంధ్రప్రదేశ్ ప్రాడక్టివిటీ కౌన్సిల్ శ్రీ టి. టి. ప్రకాశరావు ప్రసంగాన్ని ఏర్పాటు చేసింది.

పెరుగుతున్న పడుపు వృత్తిలో వున్న స్త్రీల దుస్థితి

రాయలసీమ "వెనుకబడినతనం"

రాయలసీమ పారిశ్రామిక అభివృద్ధి పనిని ప్రారంభిస్తూ, దారి పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ రాయలసీమ వెనుకబడినవానికి ప్రాంత ప్రజల "మనస్థితి" కారణమని చెప్పినట్టు తెలుస్తున్నది. రాయలసీమ ప్రజల చైతన్యలోపం ఎత్తిచూపిన శ్రీ పాయ్‌కు కృతజ్ఞతలు. ప్రాంత జనాభాలో 80 శాతం మంది నిరక్షరాస్యులుగాను, చాలామంది జీవనస్థాయి అత్యంత హీనస్థితిలోను వున్నప్పుడు వారికి రాయలసీమ పనిజ, అటవీ, పారిశ్రామిక సంపదపట్ల గురించి తెలుస్తుందని భావించలేము. ప్రాంత ప్రజలు అక్షరంగాను, మానసికంగా వెనుకబడి వుండవచ్చు. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు, ఇతర ఉన్నతస్థానాలలో వున్నవారు ప్రాంత అభివృద్ధికి కృషి చేయడానికి ఏ "వెనుకబడినతనం" కారణమైంది? రాయలసీమను అభివృద్ధి చేయవలసిన, ముఖ్యంగా పారిశ్రామికంగా అభివృద్ధిచేయవలసిన అవసరాన్ని విడిచి పరిపాలన కాలంనుంచి పెక్కు కమిషన్లు నొక్కిచెప్పలేదా? స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నో రాజకీయ పర్యవసానాలు జరిగినా చెప్పుకోదగిన పరిణామం కనబడలేదు. రాయలసీమలో లభించే అనిజసంపదను గురించి ఒక ప్రత్యేక హోరెత్తేట్టు వింటూనేవున్నాము. నిధులను గురించి ఒత్తిడి సమగ్రసర్వే అయినా జరిగిందా?

ప్రభుత్వం నిజంగా రాయలసీమ పారిశ్రామికాభివృద్ధికి కట్టుబడివుంటే, ఈ కింద పేర్కొన్న విషయాలు సమయోచితంగా పరిశీలించాలి.

(1) పరిశ్రమల స్థాపనకు కావలసిన ప్రాథమిక అవసరాలు త్వరితంగా అభివృద్ధిచేయడానికి, పారిశ్రామికీకరణ మేరపరచడానికి మాస్టర్ ప్లాన్ ఆధారంగా సమగ్ర కార్యక్రమం రూపొందించి అచ్చితంగా అమలు చేయాలి. నిధుల కొరత ఇందుకు అడ్డు రాకూడదు. ఇందుకుగాను ప్రత్యేక సహాయానికై కేంద్రానికి విజ్ఞప్తి చేయాలి. ప్రపంచ బ్యాంకు వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి సహాయం కోరాలి. రాయలసీమ సహాయ-యుక్తాలు సేకరించడానికి రిజర్వు బ్యాంకు నుంచి అనుమతి కోరాలి. (2) స్థానిక వనరులను అనుగుణమైన పరిశ్రమలకు ఈ ప్రాంతానికి మళ్ళించాలి. (3) ఆలస్యానికి, చికాకుకు, ఖర్చుకు కారణమయే పద్ధతులను సవరించి ప్రత్యేక ప్రోత్సాహక చర్యలు ప్రకటించాలి. పరిశ్రమల శాఖ పరిస్థితి బాధ్యతలు స్వీకరించి ప్రధానపాత్ర వహించేటట్టు చూడాలి.

(4) రాయలసీమ ప్రధానిక, అభివృద్ధి మండలి పబ్లిక్ రంగంలో మరింత పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంద్వారా కేంద్రంపై వత్తిడి తేవాలి. రాష్ట్రంలో పారిశ్రామికీకరణకు ఏర్పడిన వివిధ కార్పొరేషన్లు ఈ ప్రాంతం విషయంలో తమ విధులు సత్వరంగా నిర్వర్తించేట్లు చూడాలి.

ఒక ప్రత్యేక నివేదికలు, విపోర్టులు, ఉద్ఘాటనలు, వాగ్దానాలతో దస్త్రాలు నిండిపోగా, రాయలసీమ చరిత్ర భంగపడిన ఆశల పట్టికగానే మిగిలిపోయింది 'మానసికమైన వెనుకబడినతనం 'ఆర్థికమైన వెనుకబడినతనంతోముడివడి వుంటుంది.

ఇప్పటికప్పుడు దానినిమార్చలేము. ప్రజాప్రతినిధులు, ఎన్నికయిన ప్రభుత్వాలు, సంస్థలు అభివృద్ధి కార్యక్రమాల విషయాల దృష్టిగుణ్ణి ఉత్తేజితమైనదిగా రాష్ట్ర సాహిత్య అకాడమీ నిర్ణయించి 1110 రూపాయలు బహుమతి ప్రకటించింది.

ఎస్. సుబ్బరామిరెడ్డి,
కార్యదర్శి, లఘుపారిశ్రామికుల సంఘం,
ప్రొద్దుటూరు.

సంగ్రహ వార్తలు

రాష్ట్రప్రభుత్వానికి శ్రీ యాదవ్ హితవు

లక్నో, సెప్టెంబర్ 25— ఆర్థిక సంక్షోభాలను అధిగమించడానికి కేంద్రంపేద ఎచ్చుతనంగా అధారపడకుండా తమ సొంత వనరుల సమీకరణకు కృషిచేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు అఖిలభారతీయకాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ సలహా ఇచ్చారు.

దేశంలో పెక్కు ప్రాంతాలలో వరదలు, దుర్భిక్షం పరిణామంగా ఆర్థిక సంక్షోభం తీవ్రతరమైనదని ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

లావోస్ కొత్త రాయబారి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— ఇండియాలో లావోస్ కొత్త రాయబారిగా నియమితులైన పాంగ్ దేకి ఉప్రవన్ నేడు తన అధికార పత్రాలను రాష్ట్రపతి కనిలో ప్రెసిడెంట్ వరాహగిరి అహమ్మద్‌కు అందజేశారు.

గుంటూరు బిషప్ బాలశౌరి మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 25—గుంటూరు బిషప్ బాలశౌరి నేటి తెల్లవారుఝామున ఇక్కడ మరణించారు.

ఆయన వయస్సు 48 సంవత్సరాలు.

ఆనవరి 26 వ తేదీన పోప్‌పాల్ శ్రీ బాలశౌరిని బిషప్‌గా నియమించారు.

ప్రకాశం, గుంటూరు జిల్లాల బాధ్యతలను ఏప్రిల్ 25 వ తేదీన స్వీకరించారు.

నేటి సాయంత్రం బోనేష్ కాన్వెంట్ చర్చిలో జరిగే కర్మకాండలకు ఆంధ్రలోని బిషప్స్ అందరు హాజరవుతారు.

పశ్చిమ బెంగాల్‌లో "క్షామం" పరిస్థితి

కలకత్తా, సెప్టెంబరు 25— పశ్చిమ బెంగాల్‌లో "దారుణ క్షామ పరిస్థితి నెలకొన్నదని, దీన్ని ఎదుర్కొనడానికి సోషలిస్ట్ యూనియన్, ఇతర అంతర్జాతీయ సహాయ సంస్థలనుంచి అహారధాన్యాలను దిగుమతిచేసుకొనాలని పార్లమెంటుసభ్యుడు శ్రీ సమర్‌గుహ నిన్న కేంద్రప్రభుత్వాన్ని అర్థించారు.

టెలివిజన్‌పై వార్తా పత్రికల ప్రసారం

బిబిసిచే ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— టెలివిజన్‌లో వార్తా పత్రికలు చదువుకోవడానికి వీలుగా బిబిసి నిన్నటినుంచి వార్తాపత్రికలను ప్రసారం చేయడం ప్రారంభించింది. "సీఫాక్స్" పేరుతోగల ఈ పద్ధతి ప్రకారం, రెండేళ్ళ ప్రయోగాత్మక ప్రాతిపదికపై టెలివిజన్‌లో వార్తా పత్రికలను కూడా ప్రసారం చేస్తారు.

ఆస్ట్రేలియా కరెన్సీ విలువ తగ్గింపు

కాన్‌బెరా, సెప్టెంబరు 25— ఆస్ట్రేలియా డాలర్ విలువ నేటి నుంచి 12 శాతం తగ్గిస్తున్నట్టు ప్రధాని విట్లామ్ నేడు ప్రకటించారు.

అంతర్జాతీయ ముఠాలతో ఢిల్లీ స్మగ్లర్ల సంబంధాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25—గత ఆదివారం ఇక్కడ ఆ తరంగికభద్రతా చట్టం క్రింద అరెస్టయిన ప్రముఖ స్మగ్లర్లు హర్భన్స్‌లాల్, హరీష్ సింగ్ గ్రోవర్‌లకు అంతర్జాతీయ స్మగ్లర్లతో సంబంధాలున్నాయనీ, వారిద్దరిపై కోర్టులలో కేసులు పెండింగ్‌లో వున్నాయనీ అధికారవర్గాలు నేడు వెల్లడించాయి.

స్మగ్లింగ్ కేసులలో రెండు 10 లక్షల రూపాయల బెయిళ్ళపై వున్న హర్భన్స్‌లాల్‌కు, పాకిస్తాన్‌లో "గోల్డ్ కింగ్"గా పేరొందిన ప్రముఖ అక్రమ రవాణాదారు అబిద్ అలీతో సంబంధాలున్నట్టు తెలుస్తున్నవి.

1963లో జరిగిన బంగారం స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన బి.ఎ.సి. ఫైలట్ చార్లెస్ మిలోనీకూడా హర్భన్స్‌లాల్‌కు వ్యతిరేకంగా సాక్ష్యంచెప్పాడు. మిలోనీ తన వద్ద 15 కిలోల బంగారం కడ్డీలు దాచిపెట్టుకుందుకు ఇండియాలో తన అనుభవించాడు. ఆ బంగారం కడ్డీలు హర్భన్స్‌లాల్‌కు ఇవ్వడానికి తెచ్చానని శ్రీ మిలోనీ చెప్పాడు.

గ్రోవర్‌కు ఎయిరవళ్ళు దిగుమతి ధాటుంతో సంబంధాలున్నాయి. అతనికి హాంగ్‌కాంగ్, కాబూల్‌లలో స్థావరాలున్నాయి. విదేశీ కరెన్సీ వ్యవహారాలుచూస్తుంటాడు. అతని అంతరంగికుడు రాజేష్ ఒక ఎయిర్‌ఇండియా పోలీసులు ఇటీవల ఢిల్లీ విమానాశ్రయంలో పట్టుకున్నారు. ఆమె పట్టుపెట్టి మొత్తంలో గల పాకిస్తాన్ కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు.

పై ఇద్దరూ 1950 నుంచి స్మగ్లింగ్ వ్యాపారం చేస్తున్నారని అధికారవర్గాలు తెలిపాయి.

1966 మధ్య చాందినీ చౌక్‌లోగల ఒక కంపెనీలో అకౌంటెంట్‌గా పని చేసిన హర్భన్స్‌లాల్, 1965 ఇండో-పాక్ యుద్ధానంతరం ఉభయదేశాల మధ్య సంబంధాలు వెడిసికొట్టే ముందు వరకు, పాకిస్తాన్ స్మగ్లర్లకు రక్షణ ఇస్తుండేవాడు.

పాకిస్తాన్ స్మగ్లర్ అబిద్ అలీ దాక్ మరిది ఘులాం సర్వార్, హిందువు పేరుతో 1963 లో హర్భన్స్‌లాల్ ఇంటి అవరణలో అరెస్టయ్యాడు. అప్పుడు అతనివద్ద 44 కిలోల బంగారం వుంది.

1963-64 లోనే హర్భన్స్‌లాల్‌ను రక్షణ నిబంధనలక్రింద అరెస్టుచేయడానికి ఉత్తర్వులు జారీఅయ్యాయి అయితే, అతడు అజ్ఞాతవాసానికి వెళ్ళిపోయాడు.

ప్రస్తుతం బట్టల దుకాణం యజమాని అయిన హర్భన్స్‌లాల్ 1971 లో హరిద్వారాలోని బహదూర్ షర్‌లో పది లక్షల రూపాయల విలువైన బంగారం బిస్కెట్లు కలిగివుండగా అరెస్టయ్యాడు.

దీనికి సంబంధించిన కేసు కోర్టులో అవిచ్ఛిన్నంగా వుంది. అతడు తొలుత 28-30 తేదీలలో కోర్టుకు హాజరుకావలసి వుండగా, పోలీసులు అతనిని 27 వ తేదీన అరెస్టుచేశారు.

హర్భన్స్‌లాల్ నిద్ర పోతుండగా ప

15 లక్షల టన్నుల ఎరువుల సప్లయికి రుమేనియా సమ్మతి

ఐదేళ్ళలో అమలుజరిగే పెక్కు కార్యక్రమాలపై ఇండియాతో ఒప్పందం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24—1978 నుంచి ఐదేళ్ళపాటు రుమేనియా నుంచి ఇండియా 15 లక్షల టన్నుల ఎరువులను పొందుతుంది. అయితే, ఎరువుల సప్లయికి బదులుగా ఇండియా అదే కాలంలో 130 లక్షల టన్నుల రాకిరాయిని రుమేనియాకు ఎగుమతిచేస్తుంది.

ఇండియా, రుమేనియాల మధ్య పరిణత హెచ్చుగా ఆర్థిక సహకారానికి చేసుకున్న ఒప్పందంలో ఈ వివరాలు వున్నాయి. ఈ ఒప్పందంపై నిన్న బుఖారెస్టులో సంతకాలు జరిగాయి. ఇందులోరుమేనియన్ సంయుక్త కమిషన్ ప్రతిపక్ష సహకారం తదుపరి ఈ ఒప్పందం కుదిరింది.

ప్రస్తుతం రెండు దేశాల మధ్య 60కోట్ల రూపాయలమేరకు వాణిజ్యం జరుగుతున్నది. దీనిని 120 కోట్లకు పెంచాలని రెండు దేశాలు అంగీకరించాయి.

పెట్రోల్ అన్వేషణ పరికరాలను, పెట్రోల్ శుద్ధి కర్మాగారాలకు అవసరమైన యంత్రాలను దీర్ఘకాలిక ప్రాతిపదికపై సప్లయి చేయడం గురించికూడా ఒప్పందంలో పొందుపరచారు.

పెట్రోలియం, కెమికల్స్, విద్యుచ్ఛక్తి, వ్యవసాయం, జలసంపద వినియోగం, భూమిని పంటల హెక్టరు దిగుబడికి వీలుగా వినియోగించుకోవడంవంటి విషయాలలో కూడా ఇండియా, రుమేనియాల మధ్య సహకారం పుంటుంది.

కొన్ని పెట్రోల్ శుద్ధి కర్మాగారాల స్థాపనకు రుమేనియా సహాయపడుతుంది. తొంగాయిగనిలోని కిరసనాయిల్ శుద్ధి కర్మాగారానికి, కోకింగ్ పరిశ్రమకు రుమేనియా సహాయం చేస్తుంది.

14 లక్షల్ను రుమేనియా సప్లయి చేస్తుంది.

మూడవ దేశంలో పెట్రోల్ అన్వేషణలో రెండు దేశాల మధ్య సహకారం గురించికూడా చర్చించారు.

పొద్దుతిరుగుడు పువ్వు పంట అభివృద్ధిలోను, సుగర్‌బీట్ వ్యవసాయంలోను, మేలిరకం విత్తనాల అభివృద్ధిలోను రుమేనియా, ఇండియా సహకరించుకోవాలని నిర్ణయించారు.

భూగర్భ జలసంపద అన్వేషణలో రుమేనియా సహాయం చేసింది.

కొలంబోలో జరిగిన 20వ కామన్వెల్త్ దేశాల సమావేశాలలో ప్రసంగిస్తున్న భారతదేశ ప్రతినిధి, ఆంధ్ర లెజిస్లేచర్‌టివ్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య

బీహార్ నాయకత్వం మార్పు వార్తలు

అబ్దుల్ గఫూర్ ఖండన

పాట్నా, సెప్టెంబర్ 24— రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వంనుంచి తమను తప్పించనున్నారన్న వార్తలు చిలిపితనంతో కూడుకున్న అర్థం లేని వార్తలుగా బీహార్ ముఖ్యమంత్రి అబ్దుల్ గఫూర్ అభివర్ణించారు.

ఢిల్లీనుంచి వచ్చిన వెంటనే పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, నాయకత్వం మార్పు గురించి కాని, మంత్రి వర్గం పునర్వ్యవస్థీకరణ గురించి కాని అధిష్ఠాన వర్గంతో తాము చర్చించలేదని ఆయన చెప్పారు.

శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌తో తాము చర్చలు జరిపానని, చర్చనీయాంశాలు ఆయనకు, తనకు తెలుసునని ఆయన అన్నారు.

ఒక ప్రశ్నకు జవాబిస్తూ, బీహార్‌లో సమస్య ఏదీ లేదని చెప్పారు.

ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సీతారాం కేసరి విడిగా పత్రికలవారితో మాట్లాడుతూ, నాయకత్వం మార్పే విషయం నిర్ణయించవలసింది అధిష్ఠానవర్గం మాత్రమేనని చెప్పారు.

ఢిల్లీ, లిస్బన్‌ల మధ్య తిరిగి దౌత్య సంబంధాలు

ఉభయ దేశాల విదేశాంగ మంత్రుల నిర్ణయం

న్యూయార్క్, సెప్టెంబర్ 24—తమ రెండు దేశాలమధ్య దౌత్యసంబంధాలను పునరుద్ధరించుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఇండియా, పోర్చుగల్ దేశాలు నేడు నిర్ణయించుకున్నాయి.

ఇండియాలోనిమాజీపోర్చుగీసు ప్రాంతాలైన గోవా, దామన్, దయ్యూ, దాద్రా, నగర్ హవేలీలపై భారతదేశం సార్వభౌమత్వాన్ని పోర్చుగీసు గుర్తించినమీదట ఈ అంగీకారానికి రావడం జరిగింది.

భారత విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్, పోర్చుగీస్ విదేశాంగ మంత్రి హరియో సొరెస్ మధ్య నేడు 90 నిమిషాలపాటు సమావేశం జరిగిన తరువాత ఈ నిర్ణయం గైకొనడం జరిగింది.

ఈ చర్చల అనంతరం విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో ఈ నిర్ణయాన్ని ప్రకటిస్తూ, దౌత్య సంబంధాల పునరుద్ధరణకు సంబంధించిన ఒప్పందాన్ని అమలు చేయడానికి రెండు దేశాల ప్రతినిధుల సమావేశాలు అధ్యయనభావిలో ఏర్పాటు చేయడానికి రెండు పక్షాలు అంగీకరించినట్టు పేర్కొన్నారు.

తాము ఆక్రమించిన భూభాగాలను భారతదేశానికి శాంతిపూర్వకంగా అప్పగించడం విషయంలో సంప్రతింపులకు 1950 లో పోర్చుగల్ తిరస్కరించిన పరిస్థితంగా రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.

15 ఏండ్ల సర్వీసు విదపకూడా ఉద్యోగం 'పర్మనెంటు' కాని స్థితి

ఆరోగ్య, వైద్యశాఖలో కొందరు డాక్టర్ల దుస్థితి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 25— రాష్ట్ర ఆరోగ్య, వైద్య శాఖలలో పనిచేస్తున్న సుమారు డజనుమంది డాక్టర్లు పది నుంచి పదిహేను సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్నప్పటికి వార్షిక ఇంక్రిమెంట్లు పొందలేదు. అధికారవర్గాలు నేడీ విషయాన్ని దృష్టికివచ్చాయి. అయితే, ఈ వైద్యులు ఉద్యోగాలలో నియమింపబడగానే స్థానిక సంస్థలకు డిప్యుటేషన్‌పై పంపబడినారని, అందువల్ల వారి సర్వీసును ప్రభుత్వం క్రమబద్ధం చేయలేదని, కనుకనే వారు ఇంక్రిమెంట్లు పొందలేదని తెలిసింది.

వారిలో కొందరు వైద్యులు గత ఆరు మాసాలుగా సుమారు పది పదిహేను సర్వీసులు ఆరోగ్య శాఖ మంత్రికి స్వయంగాను, కొందరు రాజకీయ నాయకుల ద్వారాను తమ దురవస్థను తెలియచేశారు. అయినా, విషయం ఇంకా "పరిశీలన"లో వున్నదని ఒక వైద్యుడు పేర్కొన్నారు.

"పైరవీలు చేయడం మా మంత్రికి నచ్చని సంగతి. అయినా నేను ఇంతవరకు డజను మందిని ఆశ్రయించి, వారితో చెప్పించాను. అయితే, ఎక్కడి గొంగడి అక్కడే వున్నది" అని ఎన్నాళ్లుగ సంవత్సరాల సర్వీసును తరువాత తాత్కాలిక ఉద్యోగిగా కొనసాగుతున్న వైద్యుడు ఈ వేలేకరికి తెలియచేశారు. ఉద్యోగానికి ఎన్నికచేసి, మమ్మల్ని స్థానిక సంస్థలకు పంపితే అది మా తప్పండీ. అని అతడు ఎంతో ఆవేదనతో అన్నాడు.

తెలంగాణా మృత వీరులకు ఇద్దరు కొత్త మంత్రుల శ్రద్ధాంజలి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 25—ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంకోసం గతంలో పోరాడిన తెలంగాణా ప్రజాసమితి మాజీ నాయకులు. ప్రస్తుతం కొత్తగా నియమింపబడిన మంత్రులు శ్రీ కె. వి. కేశవులు, శ్రీ ఎస్. వెంకట్రామారెడ్డి నేడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాజభవన్ నుంచి బయలుదేరి, అసెంబ్లీ భవనాలకు ఎదురుగా గన్‌పార్కువద్ద వున్న మృతవీరుల స్మారక చిహ్నానికి పుష్పగుచ్ఛాలు పంపారు.

ప్రత్యేక తెలంగాణాకోసం అమరులు కాని వారికోసం ఈ స్మారకచిహ్నాన్ని నిర్మించారు. మంత్రులు ఇద్దరు ఇక్కడికు వెళ్ళినప్పుడు వారినెంత చాలామంది ప్రజలు వచ్చారు. మంత్రులు పుష్పగుచ్ఛాలు పుంచుతున్న సమయంలో 'జై తెలంగాణా' అని అంటూ ప్రజలు పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఆ సమయంలో జోరున వర్షం కురుస్తున్నది.

కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం

(1 వ పేజీ తరువాయి)

కోర్టులు, వైద్య శాఖ ఇచ్చారు. శ్రీ కేశవులుకు చేనేత శాఖ కేటాయించారు.

నెలకోజులలో తిరిగి మంత్రివర్గం విస్తరణ

ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నత్రికలవారితోమాట్లాడుతూ మంత్రివర్గంలో ప్రాతినిధ్యంలేని జిల్లాలకు నెలరోజుల లోపుగా ప్రాతినిధ్యం కల్పించగలమని తెలియజేశారు.

మంత్రుల పోర్టుఫోలియోలు

1. శ్రీ జె. వెంగళరావు: సాధారణ పరిపాలన, హోం, లా అండ్ ఆర్డర్, ప్లానింగ్, మేజర్ ఇరిగేషన్.

2. శ్రీ పి. రంగారెడ్డి: చిన్నమొత్తాల పొదుపుతోసహా ఆర్థిక శాఖ, వాణిజ్య పన్నులు, సహకార, వర్క్స్ రిలేషన్స్, సినిమాటోగ్రఫీ, గృహనిర్మాణం, గృహవసతి.

3. శ్రీ పి. జనారెడ్డి: చక్కెర మినహా మిగతా పరిశ్రమలు.

4. శ్రీ జె. చొక్కారావు: ఆహారోత్పత్తితో సహా వ్యవసాయం, ఎస్. ఎస్. ఎస్, సహకార చక్కెర ఫ్యాక్టరీలు, ఇండస్ట్రీ యూనిట్లతో సహా చక్కెర పరిశ్రమ, రవాణా.

5. శ్రీ కె. రాజమల్లు: ఆరోగ్యం, ఇండియన్ మెడిసన్‌తో సహా వైద్యం.

6. శ్రీ అర్. ఎస్. సూర్యనారాయణరాజు: దేవాదాయ ధర్మాదాయ.

7. శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ: అడవులు, వాక్స్.

8. శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు: మీడియం, ఇరిగేషన్, వరదల నిరోధం, మురుగు నీటి పారుదల.

9. శ్రీ టి. అంజయ్య: కార్మిక, పారిశ్రామిక శిక్షణ సంస్థలతోసహా ఉపాధి కల్పన, పునరావాసం.

10. పి. నరసారెడ్డి: భూమిశిస్తు, రిజిస్ట్రేషన్, స్టాంపులు, జాగీర్ పాలన, ఋణాల పరిష్కార పథకం, లెజిస్లేచర్, ఎన్నికలు.

11. శ్రీ బి. సుబ్బారావు: సహకారం.

12. శ్రీ ఎల్. లక్ష్మణదాస్: గ్రామీణ మంచినీటి సరఫరాలో సహా పంచాయతీరాజ్.

13. శ్రీ జి. రాజారాం: విద్యుచ్ఛక్తి.

14. శ్రీ సి. సుబ్బారాయుడు: పురపాలక సంఘాలు, పట్టణాభివృద్ధి టౌన్ ప్లానింగ్.

15. శ్రీ ఎం. వి. కృష్ణారావు: ప్రాథమిక, సెకండరీ, కాలేజీ విద్య, అకాడమీలతో సహా సాహిత్య, శాస్త్రీయ సంఘాలు, సాంస్కృతిక వ్యవహారాలు: విద్య, పరిశోధన, శిక్షణ స్టేట్‌కౌన్సిల్, రెసిడెన్షియల్ స్కూల్స్, ఆధునిక భాషల అభివృద్ధి, అధికారభాష, చరిత్ర, స్థానిక త్రోయ్యపం.

16: శ్రీ సి. హెచ్. వెంకట్రావు, ప్రధాన రహదారులు, రోడ్లు, ఓడరేవులు, పబ్లిక్ వర్క్స్, పిడబ్ల్యుడి, వర్క్‌షాప్, రైల్వే, టెలిగ్రాఫ్.

17. శ్రీ బి. శ్రీరాములు: సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, సాంస్కృతిక విద్య, పురావస్తుశాఖ, యాత్ర సర్క్యూట్.

18. శ్రీ వి. వెంకటరెడ్డి: ఫైర్ ఇరిగేషన్.

19. శ్రీ సి. హెచ్. దేవేందర్‌రావు: టూరిజం, సాంస్కృతిక ప్రతినిధివర్గాలు, పత్రికా సైకిళ్లు, ప్రెస్, క్రీడామండలి, లలితకళాభారతి, నాగార్జునసాగర్ మ్యూజియం.

19 శ్రీమతి పి. లక్ష్మీబాయి: శ్రీ సంక్షేమం, శిశుసంక్షేమం.

21. శ్రీ వి. పురుషోత్తమరెడ్డి: ఎక్సైజ్, జైళ్ళు, ఫిషరీస్, భూగర్భశాస్త్రం, మైనింగ్ కార్పొరేషన్, అగ్రో-ఇండస్ట్రీస్.

22. శ్రీ పి. మహేంద్రనాథ్: మార్కెటింగ్, ప్రభుత్వ గిడ్డంగి సంస్థలోసహా పౌర సరఫరాలు.

23. శ్రీ డి. [illegible]: పశువులు, రేవులు, వాణిజ్య పంటలు, ఎగుమతుల అభివృద్ధి.

24. శ్రీ టి. వెంకటరామారెడ్డి: పశుసంవర్ధక, కోళ్ల, తెలుగు తెలుపబడింది, [illegible] తెలుపబడింది, పాలసరఫరా పథకాలు, గ్రామ పంచాయతీలు, వ్యవసాయ ఋణాలు.

25 శ్రీ టి. అచ్చమాంబ: లా, కోర్టులు, వైద్య, స్టేషనరీ, ప్రింటింగ్.

26 శ్రీ కె. వి. కేశవులు: చేనేత, టెక్స్‌టైల్, స్పిన్నింగ్ మిల్స్‌తో సహా టెక్స్‌టైల్స్.

ఇండియాకు ప్రపంచం బ్యాంకి సహాయం

హైదరాబాద్, సెప్టెంబర్ 24—ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచుకొనడానికి వచ్చే రెండేండ్ల కాలంలో భారతదేశానికి ప్రపంచం బ్యాంకి తన సహాయాన్ని పేర్కొనదగిన మేరకు పెంచగలదని బ్యాంకి ఋణ విషయాల నిపుణుడు వాన్ వాలెన్‌బర్గ్ నేటి సాయంత్రం ఇక్కడ బ్యాంకర్స్ క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ తెలియచేశారు.

28 వ తేదీన మంత్రి శ్రీ రంగారెడ్డి లండన్ పయనం

హైదరాబాద్, 25—ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి వైద్య పరీక్షకై ఈ నెల 28 వ తేదీన ఢిల్లీమీదుగా లండన్ వెడుతున్నారు.

ఆయన చీలమండలకు బాధవల్ల వైద్య పరీక్ష అవసరమైంది.

శ్రీ రంగారెడ్డి తిరిగి అక్టోబరు పదవ తేదీకి తిరిగివస్తున్నారు.

శ్రీ వి. జగపతిరావు

హైదరాబాద్, సెప్టెంబర్ 25— సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ మూడవ తేదీ వరకు లండన్‌లో సహకారంపై జరిగే 42 వ అంతర్జాతీయ సదస్సుకు ప్రతినిధిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేటర్ శ్రీ వి. జగపతిరావును భారత జాతీయ సహకార సంఘం నిర్ణయించింది.

మూడు వారాలపాటు సహకార సంస్థలపై అధ్యయనం జరిపేందుకు శ్రీ రావు అమెరికాలో కూడా పర్యటిస్తారు.

కొచ్చిన్, సెప్టెంబర్ 24— పది రూపాయల డొంగ తరెస్సీకోట్ల కేసులో కొట్టాయం సమీపంలోని బదమలూరు గ్రామంలో క్రిష్టన్ నంబూద్రి అనే ఒక హోమియో డాక్టర్‌ను పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

రాష్ట్రంలో 35 లక్షల మంది క్షామ బాధితులు: ఎం. పి. వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25— ఆంధ్రప్రదేశ్‌లో 35 లక్షల మంది కరవుకు గురైనారని పార్లమెంటు సభ్యుడు శ్రీ చందూలాల్ చంద్రాకర్ ప్రకటించారు.

ఆయన మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లలో పర్యటించిన అనంతరం ఒక ప్రకటన చేస్తూ అలా పేర్కొన్నారు.

శ్రీ చందూలాల్ చంద్రాకర్ ఇర్వలిస్టు.

మొత్తం దేశానికి ధాన్యాగారమని చెప్పబడే మధ్యప్రదేశ్‌లోని భట్టిప్రోలు వంద సంవత్సరాలలో ఎన్నడూ కన్నీరెరుగని ఋచానికి గురైనదని, అయితే, ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రాంతాన్ని కరవుకు గురైన ప్రాంతంగా ప్రకటించలేదని, కేంద్ర ప్రభుత్వం కూడా ఎలాంటి సహాయం చేయకపోగా రాష్ట్ర ప్రభుత్వం అవసరాలపై అంచనాలు చేయడానికి, లేదా సహాయక కార్యక్రమాలు ప్రారంభించడానికి ఎలాంటి చర్యలు గైకొనలేదని విమర్శించారు.

ధాన్యగారమని చెప్పబడే భట్టిప్రోలులో ప్రజలు తీవ్రకరు గురయ్యే పరిస్థితిలో కలరని, వేలాదిమంది వలసలకోసం నగరాలకు వలసపోతున్నారని ఆయన చెప్పారు.

నిజామాబాద్ జిల్లాలో 30 లక్షల విలువైన ఎరువుల నిల్వలు

రైతుల పర్మిట్లకోసం వేచివున్నట్టు వెల్లడి

నిజామాబాద్, సెప్టెంబరు 25— రైతులకు పర్మిట్లకోసం వేచివున్న కారణంగా జిల్లాలో 30 లక్షల రూపాయల విలువైన వివిధ రకాల ఎరువుల నిల్వలు డీలర్లవద్ద చేయకుపోయి వున్నట్టు జిల్లా ఎరువుల వర్తకుల సంఘం అధ్యక్షుడు శ్రీ డి. వెంకటేశ్వరరావు ఇటీవల ఇక్కడ తెలియజేశారు.

అరువు వర్తకానికి సంబంధించి రైతులకు ఇచ్చిన ఎరువుల బాలాకు డబ్బు పెద్ద మొత్తం డీలర్లకు రావలసివుందని కూడా ఆయన చెప్పారు.

నిజామాబాద్ జిల్లాలో ఎరువుల పంపకం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాద్, సెప్టెంబరు 25—స్థానిక మర్చెంట్స్ అసోసియేషన్ సొంత భవనంలో ఇటీవల వ్యవసాయ విలేకరులు, స్థానిక పాత్రికేయుల సంపాదకుల సమావేశాన్ని నిజామాబాద్ ఎరువుల వ్యాపారుల అసోసియేషన్ ఏర్పాటు చేసినది.

నిజామాబాదు జిల్లాలోని ఎరువుల వ్యాపారులు వీరైనంత శక్తిసామర్థ్యాలతో జిల్లాలోని అన్ని ప్రాంతాలకు ఎరువులను అందించి, అధికారుల ఆదేశాలను పాటిస్తూ, రైతులకు సహాయపడిన విషయాన్ని అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ డి. వెంకటేశ్వరరావు వివరించారు.

ఎరువులను కృత్రిమంగా అమ్ముతున్నారని ఇటీవల కొందరు లేవదీసిన ప్రచారం యదార్థం కాదని, ఈ విషయాన్ని జిల్లా అధికారులు కూడా అంగీకరించారని శ్రీ వెంకటేశ్వరరావు అన్నారు.

ఎరువుల బ్లాక్‌మార్కెట్, కృత్రిమ పరోధ ఒకే లాగా సిటీ అసోసియేషన్ కృషిచేసి నివారణం ఆపే పక్షం అధికారులు ప్రకటించారని శ్రీ వెంకటేశ్వరరావు చెప్పారు.

విజయవాడలో 'బ్లాక్ మెయిల్' చేసే యువకుల అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 24—కొందరు యువకులను అసహజమైనలైంగిక చర్యలకు ప్రేరేపించబడేటట్టుచేసి, వారు తప్పుడు పనులు చేస్తున్నారని వారి భార్యలకు తెలియజేస్తామని బెదరించి ఆ వ్యక్తులవద్ద వున్న నగదును, రిస్టువాచీలను, ఉంగరాలను, రేడియోలను లాగుకొని "బ్లాక్ మెయిల్" చేసే నలుగురు యువకులను నిన్న రాత్రి నేరపరిశోధక శాఖ పోలీసులు అరెస్టు చేశారు.

ఇటువంటి నేరాలు విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో జరుగుతున్నట్టు తెలిసింది.

16 మంది యువకులు నాలుగు జట్టులుగా ఏర్పడి, సుమారు వందమందిని వివిధ జిల్లాలలో మోసం చేసినట్టు తెలిసింది.

విజయవాడలో ప్రకాశంబజార్, రాధ వయ్యా పార్కు, బస్‌స్టాండు, రైల్వేస్టేషన్, ఏలూరురోడ్డు, సినిమాహాళ్ళువద్ద బ్లాక్ మెయిల్ చేసే యువకులు బలహీనతకు గురి అయ్యే వ్యక్తులతో పరిచయం చేసుకుని విచ్చాపాటి మాట్లాడుతూ నిర్జన ప్రదేశాలకు తీసుకువెళ్ళి బలవంతంగా లైంగిక చర్యలకు పాల్పడేట్టు చేస్తారట.

ఇందులో పరొక జట్టు వచ్చి "ఇరిగిందంతామాము. నీ భార్యతో చెబుతాము లేక నలుగురిలో అల్లరిపాలు చేస్తామని" బెదరించి వారివద్ద వున్న నగదును, వస్తువులను తీసుకొనివెడతారని తెలిసింది.

ఈ నెల 22 వ తేదీ రాత్రివేళ గుంటూరుకు చెందిన పి. డబ్ల్యు. డి. శాఖకు చెందిన ఒక వ్యక్తినుంచి ట్రాన్సిస్టరు, రిస్టువాచీ, విజయవాడకు చెందిన అసిస్టెంట్ ఇంజనీరు వద్దనుంచి మూడు వేల రూపాయలు బ్లాక్ మెయిల్ చేసే యువకులు తీసుకు వెళ్ళినట్టు తెలిసింది.

నిన్న పట్టణ డి. యస్. పి. శ్రీ వి. రామచంద్రుడు పర్యవేక్షణలో పట్టణ నేర పరిశోధక శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. కృష్ణమూర్తి, ఒకటవ పోలీస్ స్టేషన్ నేర పరిశోధకశాఖ సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ పి. ప్రకాశ్‌రావు ప్రకాశం బారాజ్ వద్ద వల వన్ని నలుగురు యువకులను పట్టుకొని వారివద్దనుంచి ఆరు రిస్టువాచీలను, ట్రాన్సిస్టర్ రేడియోలను జాకెట్టుపెట్టిన ఉంగరాన్ని స్వాధీనపరచుకొన్నారు.

ఇండియన్ పీనల్‌కోడ్ 380, 420, 377 సెక్షన్లు ననుసరించి వారిని అరెస్టుచేశారు. మిగతావారికోసం పోలీసులు గాలిస్తున్నారు.

కర్నూలుజిల్లా గ్రామంలో జొన్నల లారీ దోపిడీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 24—కర్నూలు జిల్లాలోని దాదాల గ్రామానికి చెందిన వంద మంది గుంపుకట్టువైపు వెడుతున్న ఒక లారీని ఆపి, 5,000 రూపాయలు విలువ చేసే జొన్నలు దోపిడీచేసిన సంఘటన గత శనివారంరాత్రి జరిగింది.

ఈ విషయాన్ని పోలీసు అధికార ప్రకటనలో వెల్లడిస్తూ, దోపిడీలో పాల్గొన్న వారిలో దాలాసుంద హరిజనులు, బోయిలని తెలియచేశారు.

గుంతకల్లు పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు వెంటనే దర్యాప్తు జరిపి 4,410 రూపాయల విలువగల 27 బస్తాల జొన్నలు స్వాధీనం చేసుకొని 37 మందిని అరెస్టు చేశారు.

తుపాన్ హెచ్చరిక రాడార్

50 లక్షల వ్యయంతో బందరులో ఏర్పాటు

విజయవాడ, సెప్టెంబర్ 24—50లక్షల రూపాయల వ్యయంతో బందరులో తుపాను హెచ్చరిక రాడార్‌ను ఏర్పాటు చేయనున్నట్టు న్యూఢిల్లీ అబ్జర్వేటరీ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎ. కోదేశ్వరన్ తెలియచేశారు.

బందరులోను, చుట్టుప్రక్కలా పెక్కు స్థలాలను తనిఖీచేసిన డైరెక్టర్ జనరల్ ఈ రాడార్ 500 కిలోమీటర్ల రేడియస్ కలిగి వుంటుందని చెప్పారు.

భవన నిర్మాణం, పరికరాల ఏర్పాటుతో సహా మొత్తంప్రాజెక్టు రెండేండ్లలో పూర్తి కాగలదని ఆయన చెప్పారు.

తరువాత ఆయన జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్‌ను కలుసుకున్నారు. నాలుగు మాసాలలో స్థలాన్ని వాతావరణ శాఖకు అప్పగించడానికి జిల్లా కలెక్టర్ వాగ్దానం చేశారు.

348 బస్తాల ఎరువుల పట్టివేత

తణుకు రైల్వే గూడ్స్‌షెడ్‌లో

హైదరాబాద్, సెప్టెంబర్ 24— తణుకు రైల్వే గూడ్స్‌షెడ్‌పై 40 వేలు జరీదు చేసే 348 బస్తాల ఎరువులను నిమా విభాగం అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

పోర్టరిచేసిన పత్రాలలో ఈ ఎరువులను ఒరిస్సాలోని కలుంగా రైల్వేస్టేషన్ నుంచి రవాణా చేశారు.

తిరుపతి దేవాలయంలో టెలివిజన్ ఏర్పాట్లు: అధికారి వివరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 24— తిరుపతి సందర్శించే వేలాది యాత్రికులకు బంగారు వాకిలి, కళ్యాణమండపం, నడుస్తు మొదలైన నవాటిని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థవారు ప్రస్తుతం టెలివిజన్‌లో చూపిస్తున్నారు.

దేవాలయ ప్రాంగణంలో టెలివిజన్ చిత్రాలు ప్రదర్శించడం ప్రయోగాత్మక ప్రాతిపదికపై సెప్టెంబర్ 17న ప్రారంభం అయింది. అయితే బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈ కార్యక్రమం సెప్టెంబర్ 27 వరకు కొనసాగుతుంది.

ప్రయోగం వివరాలను సంస్థ మార్కెటింగ్ డివిజన్ ప్రధానాధికారి శ్రీ పి. ఎస్. శ్రీనివాసన్ నేడిక్కడ ఒక విలేకరుల సమావేశంలో వివరిస్తూ, యాత్రికులు వేచి వుండే నాలుగు హాళ్ళలో నాలుగు తెరలను ఏర్పాటు చేశామని, ప్రవాస పట్టాలను ఈ తెరలపై చూపిస్తున్నామని పేర్కొన్నారు.

గుర్తుండేలా ఫొటోలు తీయడం అన్నది పూర్తిగా నిషేధం.

పొడుగుపాటి క్యూలలో గంటలతరబడి వేచివుండే వేలాది యాత్రికులకు, అక్కడి చుట్టుప్రక్కలవారికి జరిగే వివిధ వినోదాలను తెలియజేయడం దీని ఉద్దేశం అని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్, ఎంప్లాయీస్ ఆఫీసు మొదలైన సంస్థలతోసహా అనుపత్తి ఏర్పాటులో విభిన్న ప్రదేశాలలో 50, 60 తెరలు ఏర్పాటుచేసి, కార్పొరేట్ ప్రాతిపదికపై టెలివిజన్ నెలకొల్పే ప్రతిపాదనను తిరుమల తిరుపతి దేవస్థానం పరిశీలిస్తున్నదని శ్రీ శ్రీనివాసన్ పేర్కొన్నారు. ఈ పథకానికి నాలుగు లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా.

కోతులబెడద

తిరుపతిలో కోతులబెడద బాగా వున్నది. ఎలక్ట్రానిక్ కేబుల్స్‌ను అవి కొరికి వేస్తుంటాయి. పొడుగుపాటి ఆ కేబుళ్ళను కొరికి వేయకుండా, నమిలి వేయకుండా నిరోధించడం టెలివిజన్ నిర్వాహకులకు పెద్ద సవాలుగా వుంది.

"పాటికి మా కేబుళ్ళు అంటే చాల మక్కువగా వున్నట్టుంది." అని శ్రీ శ్రీనివాసన్ హాస్యోక్తిగా అన్నారు.

కోతులపై దృష్టి పెట్టుకొని తమ తమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని ఆయన చెప్పారు. యాత్రికులు టెలివిజన్ కార్యక్రమాలను హర్షిస్తున్నారని కూడా ఆయన అన్నారు.

రాష్ట్రంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా నల్లూరు ఎన్నిక

హైదరాబాద్, సెప్టెంబర్ 24—1973-74 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ గ్రామ పంచాయతీగా తూర్పుగోదావరి జిల్లా, కపిలేశ్వరపురం మండలానికి చెందిన నల్లూరు గ్రామ పంచాయతీని నిర్ణయించడం జరిగింది.

రాష్ట్ర స్థాయి సంఘం నేడు ఈ విధంగా నిర్ణయించింది.

కృష్ణాజిల్లాలోని దుద్రపాక గ్రామ పంచాయతీ, అనంతపూర్ జిల్లాలోని గోగంట్ల గ్రామ పంచాయతీ వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాలను పొందాయి.

స్మగ్లర్ల ఆస్తుల స్వాధీనం: కేంద్ర ప్రభుత్వం యోచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24— అజ్ఞాత వాసంలోకి వెళ్ళిపోయిన రాజధానిలోని 'స్మగ్లర్ల' ఆస్తులను స్వాధీనంచేసుకునే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఒకటి, రెండు రోజులలో ఆ స్మగ్లర్ల జాబితాను ఎయిర్ హోజరుకానివక్షంలో సి. ఆర్. పి. సి. 82/83 సెక్షన్‌కింద వారి ఆస్తులను స్వాధీనంచేసుకునేందుకు కోర్టు ద్వారా చర్యలు గైకొనడం జరుగవచ్చునని ఆ వర్గాలు చెబుతున్నాయి.

దేశంలోని స్మగ్లింగ్ వ్యాపారంతో దగ్గర సంబంధాలుగల పరొక ఆయిదు గురు స్మగ్లర్ల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

వారి గృహాల వెలువల నిరంతరం కాపలా వుంటున్నది. వారిని తనుగొనడానికి పోలీసు బృందాలను ఇరుగుపొరుగు రాష్ట్రాలకు పంపాడు.

ఆంతరంగిక భద్రతా చట్టంకింద జిల్లా అధికారులు ఏడుగురిపై డిటెన్షన్ ఉత్తర్వులు జారీచేశారు. విదేశీమారక ద్రవ్యం, అక్రమ వస్తువుల రవాణాకు సంబంధించిన వ్యాపారాలు చేస్తున్నారని సమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను ఇప్పటికే అరెస్టుచేశారు.

కట్టుదిట్టంగా నడుస్తున్న "స్మగింగ్" వ్యాపారం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24— స్మగ్లింగ్ కార్యకలాపాల నిమిత్తం "బ్యాంకింగ్" చేయడంలో ప్రధానంగా వినియోగపడే "కంపెన్సేటరీ బిజినెస్" తుంటకోణాన్ని విచ్ఛిన్నంచేయడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరుగుతున్నది.

దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో వున్న స్మగ్లర్ల ముఠాలను ఏరివేయడానికి గైకొనే చర్యలలో ఇది ఒకటని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

అక్రమ రవాణా వస్తువులను కొనుగోలుచేయడానికి విదేశ కరెన్సీని వినియోగించడం కూడా స్మగ్లింగ్ కార్యకలాపాలలో చేరివున్నది. వెండ

నర్సంపేట సమితిలో రైతులకు ఎరువుల పంపిణీ

31 వేల కార్డులపై 17,220 బస్తాల సరఫరా

నర్సంపేట, సెప్టెంబర్ 25— నర్సంపేట పంచాయతీ సమితి ఒకటవ స్థాయీ సంఘం - వ్యవసాయ కమిటీ సమావేశం ఇటీవల జరిగింది. నర్సంపేట అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసరు మహ్మద్‌కలీమ్ అహ్మద్ మాట్లాడుతూ సమితిలో ఇప్పటికి 17,220 బస్తాల ఎరువులు 31 వేల మంది కార్డులున్న రైతులకు పంచిపెట్టినట్టు చెప్పారు.

సమితిలోగల 20 వేల ఎకరాల మాగాణికి గాను 16 వేల ఎకరాలలో మాత్రమే సాగు చేసినట్టు కూడా ఆయన తెలిపారు.

కొన్ని చెరువులలో నీరు లేకపోవడం, వర్షాభావంవల్ల, ప్రస్తుతం చెరువులలోవున్న నీరు కేవలం 20 రోజులకు మాత్రమే సరిపోవడంవల్ల వరి పంట పరిస్థితి ఆందోళనకరంగా వుందన్నాడు.

ఈ జిల్లాలో మొక్కజొన్న, జొన్న, వేరుశనగ వంటి పునాస, మెట్ట పంటలు బాగా వున్నాయి. నర్సంపేట మార్కెట్‌లో వాయిదాన్యాల వ్యాపారం సాగుతున్నది.

దాపుల బాగు సేతకు అయిదుగురు రైతులకు 375 రూపాయల చొప్పున, మరొక రైతుకు 300 రూపాయలు కమిటీ మంజూరు చేసింది. 14 వేల రూపాయల మేరకు స్వల్పకాలిక రుణాలు ఇచ్చే నిమిత్తం దరఖాస్తులు స్వీకరించడానికి పథకం తయారుచేయాలని కూడా సమావేశం నిర్ణయించింది.

పాఠశాలలకు ఋణాలు

పోనకల్, నల్లచెల్లి, ఉప్పరపల్లి గ్రామాలలో పాఠశాలల భవనాల నిర్మాణం నిమిత్తం మూడవ స్థాయి సంఘం ఆరువేల రూపాయల చొప్పున మంజూరు చేసింది.

2,500 మందికి మధ్యాహ్నం భోజన సదుపాయాలు కల్పించడానికి బి. డి. ఓ. హామీ ఇచ్చారు.

సమావేశాలకు సమితి ప్రెసిడెంటు శ్రీ జి. ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు.

పాకాల చెరువు నీటి వినియోగానికి చర్యలు

పాకాల చెరువు నీటి నిల్వశక్తి 30 అడుగులుకాగా ప్రస్తుతం 18 అడుగుల నీరు మాత్రమే వుందని ఇరిగేషన్ ఆఫీసరు శ్రీ ఎ.ఎస్. మూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ చెరువుల కింద 13,400 ఎకరాలు సాగుచేస్తున్నారు.

వర్షాలు పడియగలవన్న ఆశతో మొత్తం ఆయకట్టు సాగుచేశారు. ఆగస్టు నాటికి చెరువుకు 15 అడుగుల 5 అంగుళాల నీరు వచ్చింది. ఆ తర్వాత వర్షాలులేవు.

పరిణామంగా చెరువునీటిని రాటేషన్ పద్ధతిపై విడుదలచేయాలని ఇరిగేషన్ అధికారి నిర్ణయించారు. ఆ మేరకు సెప్టెంబరు నాలుగవ తేదీనుంచి ఆరు వరకు చెరువు తూములు మూసివేసి 2½ అడుగుల నీటిని అదా చేశారు. ఈ నెల 17 నుంచి సాగు చేసిన భూములకు నీరు వదిలారు.

ఈ విధంగా కృషి చేస్తున్నప్పటికీ, ఈ నెలలో వర్షం కురిసి 2 అడుగుల నీరు చెరువుకు లభించకపోతే కనీసం నాలుగు వేల ఎకరాల వంటకు దెబ్బ తగులవచ్చునని భయపడుతున్నారు.

శాస్త్రవేత్తలకు తగు ప్రోత్సాహం

శ్రీ మృత్యుంజయరావు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడలూరు, సెప్టెంబరు 25— పశ్చిమగోదావరి జిల్లా సెకండరీ స్కూళ్ళ తొమ్మిదవ సైన్సు, లలిత, జనరల్ పరిశ్రమల పిల్లల ప్రదర్శన ఇటీవల ఇక్కడ మూడు రోజుల పాటు జరిగినది. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపిరాజు ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించారు.

జిల్లాలోని నుమారు వంద సెకండరీ స్కూళ్ళు ఈ విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొన్నాయి. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఆర్. కృష్ణమూర్తి స్వాగతం పలికారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, పెరవలి సమితి అధ్యక్షులు శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు మాట్లాడుతూ విదేశాలలోవున్న భారతీయ శాస్త్రవేత్తలకు తగిన అవకాశాలను కల్పించి వారి శాస్త్ర పరిజ్ఞానాన్ని దేశ పురోభివృద్ధికి ఉపయోగించుకొనవలసినదిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

శాసనసభ్యులు శ్రీ గన్నమని నారాయణమూర్తి, ప్రభుత్వ కళాశాల ముఖ్యదాత శ్రీ చిట్టూరి వెంకటేశ్వరరావు కూడా వేదిక నలంకరించారు. జిల్లా పరిషత్తు డిప్యూటీ సెక్రటరీ శ్రీ కొల్లూరి కృష్ణమూర్తి కూడా ఉపన్యసించారు. ఋణకు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ చామర్తి వెంకట సీతారామయ్య అభివందనలతో ప్రారంభ సభ ముగిసినది.

ముగింపు సభకు శ్రీ చిట్టూరి సుబ్బారావు చౌదరి అధ్యక్షత వహించారు.

డిప్యూటీ కమర్షియల్ టాక్సు ఆఫీసరు షేక్ హుస్సేన్ బహుమతులను అందజేశారు. శ్రీ కోటేశ్వరరావు, శ్రీ బ్రహ్మయ్య శాస్త్రి ప్రసంగించారు.

ఏలూరులోని ప్రభుత్వం బాలికల పాఠశాల ప్రథమస్థానాన్ని, ఋణకులోని పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానాన్ని పొందించాయి.

ఏలూరులో కిరోసిన్ కొరత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, సెప్టెంబరు 25 — ఏలూరులో నిత్యం, కిరోసిన్, చక్కెర, సబ్బులువంటి అత్యవసర వస్తువులకు తీవ్రకొరత ఏర్పడింది.

కిరోసిన్ కొరతవలన పేద ప్రజలు తమ ఇండ్లలో దీపాలు వెలిగించుకొనడం లేదు.

డిప్యూటీ తహసీల్దారు శ్రీ టి. రామచంద్రరావు ఇటీవల ఒక కిరోసిన్ డీలరు షాపుపై హఠాత్తుగా దాడిచేసి స్టాకును స్వాధీనం చేసికొన్నారు. అత్యవసరవస్తువులు సరఫరా చేసేందుకు శాయశక్తులా ప్రయత్నించగలనని ఆయనహామీ ఇచ్చారు.

"కొత్తగొంతులు" కవితా సంకలనం ఆవిష్కరణ

నేరడ, సెప్టెంబరు 25— నల్లగొండ జిల్లా నేరడ గ్రామంలో ఇటీవల 'రుణకల్ప సంకలనము' సాహితీ సంస్థ ఆధ్వర్యాన ప్రచురించిన "కొత్తగొంతులు" కవితా సంకలనాన్ని డి.ఇ.ఓ. ఉద్దుతున్నీసా బేగమ్ ఆవిష్కరించారు.

జిల్లావరిషత్తు డిప్యూటీ సెక్రటరీ శ్రీ కె. దామోదర్ సభకు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ పి. భిక్షపతి నివేదికను చదివారు.

సంస్థ అధ్యక్షులు శ్రీ వి. మారయ్య సంస్థ కార్యక్రమాలను వివరించారు. శ్రీయుతులు డి. వెంకటనరసింహారెడ్డి, ఎస్. నరసింహస్వామి, సి. హెచ్. సీతారాములు సభలో ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ లిమిటెడ్

నోటీసు

పీరు మిక్సింగు ప్లాంటు, బుద్ధవరం స్థాక్టరీలోవున్న 8000 పాత గోనె సంచుల అమ్మకం నిమిత్తం టెండరుచేసిన కొటేషన్లు కోరబడుచున్నవి.

1. కొటేషన్లు రిసీవుచేసిన ఆఖరి తేదీ: 3—10—74 గం. 3-00లకు.
2. కొటేషన్లు తెరచు సమయము: 3—10—74 గం. 3-30లకు.
3. ధరావత్తు: రు. 1000/— (వెయ్యి రూపాయలు మాత్రమే)

మిగతా వివరములు ప్రాజెక్టు ఆఫీసరు, పీరు మిక్సింగు ప్లాంటు, బుద్ధవరం కార్యాలయ వద్ద నుండి తెలుసుకొనవచ్చును.

ప్రాజెక్టు ఆఫీసర్,
పీరు మిక్సింగ్ ప్లాంటు, బుద్ధవరం, గన్నవరం తాలూకా, కృష్ణా జిల్లా.

శ్రీ ఆనం వెంకటరెడ్డికి మంత్రి పదవి

నెల్లూరులో హర్షం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, సెప్టెంబరు 25— రాష్ట్ర మంత్రివర్గంలోకి శ్రీ ఆనం వెంకటరెడ్డిని తీసుకున్నారనే వార్త అందరంతోనే ఆయనను పెక్కుమంది అభినందించారు. మునివేల్, కోపరేటివ్, సెంట్రల్‌బ్యాంకి ఉద్యోగులు, మాజీ మునిసిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెసు కార్యకర్తలు, లెక్చరర్లు, టీచర్లు, ప్రముఖ వ్యాపారవేత్తలు, సమితి అధ్యక్షులు శ్రీ రెడ్డిని పూలదండలతో ముంచెత్తారు. శ్రీ వెంకటరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ పెక్కు టెలిగ్రాములుకూడా వచ్చాయి. తనకు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ శ్రీ వెంకటరెడ్డి కృతజ్ఞతలు తెలియచేశారు.

హత్యా నేరానికి ఒంగోలులో యావజ్జీవ శిక్ష

ఒంగోలు, సెప్టెంబరు 25— ప్రకాశం జిల్లా గిద్దలూరు తాలూకా కంభం గ్రామానికి చెందిన నాగేళ్ళ జోకప్ తన భార్యతో అక్రమ సంబంధంలదనే అనుమానంతో చీట్లపేక ఆడుతున్న బొడిచెర్ల ప్రసాదును కర్రతో కొడితే మరణించిన నేరారోపణకింద ఒంగోలు జిల్లా, సెషన్సు అడిషనల్ జడ్జి శ్రీ రాంకిషన్‌రావు మొన్న ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్షను విధించారు.

వ్యాపిత్యాసన్ ఇటీవల అడిషనల్ జడ్జిగా ప్రాసిక్యూటరు శ్రీ ఎస్. రంగారెడ్డి బాధ్యతలు చేపట్టారు.

"కొత్తగూడెంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

6,745 మంది రోగులు హాజరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, సెప్టెంబరు 25— పశ్చిమ డాక్టర్ పి. శివారెడ్డి గత 21 వ తేదీ ఇక్కడ నేత్రశస్త్రచికిత్సలు ప్రారంభించారు. ఇక్కడ ఉచితనేత్ర చికిత్సా కేంద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన గత 18 వ తేదీ నుంచి ఎనిమిదోజాబితాలు ఏర్పాటు చేశారు.

ఇక్కడ 811 మందికి శస్త్రచికిత్స చేయబోతున్నారు. 20 వ తేదీ నాటికి 7645 మంది రోగులు ఈ కేంద్రానికి హాజరయ్యారు. 28 వ తేదీరోజు ఈ కేంద్రం మూసివేస్తారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈశిబిరాన్ని సందర్శించారు.

కొత్తగూడెంలో దంత వైద్యశాల

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, సెప్టెంబరు 25— జిల్లా దంత వైద్యశాలకు ఇటీవల ఇక్కడ సింగరేణి కాలరీస్ కంపెనీ అడిషనల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి. ఎస్. రామన్ ప్రారంభోత్సవం చేశారు. ఖమ్మం జిల్లాలో దంత వైద్యశాల ఏర్పాటుచేయడం ఇదే ప్రథమం.

స్వయం ఉపాధి పథకం కింద డా॥ ఎస్. లక్ష్మీనర్సు ఈ వైద్యశాలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ స్టేట్ బ్యాంకు ఇందుకు ఆర్థిక సహాయం చేశాయి.

ఈ ఉత్సవ సభకు జిల్లా ఆరోగ్య ప్రత్యేక అధికారి శ్రీ కృష్ణారావు సోనే అధ్యక్షత వహించారు. కాలరీస్ పారిశ్రామిక సంబంధాల ప్రధానాధికారి శ్రీ భాస్కరరావు స్వాగతం చెప్పగా, ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ శ్రీ బి. మోణిక్యాచారి డా॥ లక్ష్మీనర్సును పరిచయం చేశారు.

ప్రఖ్యాత నాట్యాచార్యులు శ్రీ కోరాడ తమ బృందంతో లక్నో ఆంధ్ర మహాసభ ఆధ్వర్యాన హనిపూడి నాట్య ప్రదర్శన ఇచ్చిన సందర్భంలో ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ అక్బర్ అలీఖాన్ శ్రీ కోరాడ బృందాన్ని అభినందించినప్పటి ఫొటో

నరసరావుపేట సమితిలో ఎరువుల కోసం రైతులపాట్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, సెప్టెంబరు 25— గుంటూరు జిల్లా నరసరావుపేట సమితి గ్రామాలలో ఎరువుల పంపిణీ హడావుడిగా జరిగింది. గ్రామాలనుంచి రైతులు గత వారం రోజులుగా వేలకొలది పచ్చి రోజులు తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

ప్రస్తుతం మెట్టపొలాలకు ఎరువుల పంపిణీని ప్రారంభించారు.

జూలై ఒకటవ తేదీనుంచి కార్డుమీద ఎరువులను పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టరు చేసిన ప్రకటన వాగ్దానంగానే మిగిలిపోయినది.

మూడు ఎకరాలలోపు రైతులకు ముందుగా ఎరువుల పంపిణీ జరుపవలసినదిగా కలెక్టర్ చేసిన పుత్తర్వు ఆచరణలో పాడుగా తయారైనది.

గ్రామాలలో ఏ రైతుకు మూడు ఎకరాలకు మించి భూమి చూపకుండా లిస్టులు తయారయాయి.

లిస్టులను తయారు చేయడంలో గ్రామ పెత్తందారులు, గ్రామ కమిటీ సభ్యులతో లాలూచీపడి కుంభకోణం జరిపి తప్పుడు పేర్లతో లెక్కలు అదనంగా చూపి ఎరువులను కాజేసినట్టుగా చెప్పుకొంటున్నారు.

ఆరెకరాలకుపైగా భూవసతిగల రైతులు తమకు ఎరువు ఇవ్వవలసినదిగా అధికారుల వద్దకు వెళ్ళగా, గ్రామం ఆయకట్టు మొత్తానికి కేటాయించిన ఎరువులను పంపిణీ చేశామని తమకు యిక నావని అధికారులు చెబుతున్నారు.

భూమిలేని వారమని చనిపోయిన వారి పేర్ల లిస్టులోవ్రాసి దళారులు కాజేసిన ఎరువులు హెచ్చు మొత్తంలో బ్లాక్‌మార్కెట్‌లో విక్రయించినట్టు కొన్ని గ్రామాలనుంచి కలెక్టరుకు ఫిర్యాదులు వెళ్ళినట్టుగా తెలుస్తున్నది. ఈ విషయంలో ఇంతవరకు అధికారులు చర్యలు తీసుకొన్నట్టులేదు.

సకాలంలో ఎరువులు సరిపడా ఇవ్వనందున రైతులు తమ పైరులు దెబ్బతింటాయనే భయంతో బ్లాక్‌మార్కెట్‌లో కొంటున్నారు.

బ్లాక్‌లో యూరియా రు. 250 లు 28 : 28 రు. 250 లు. కాంప్లెక్సు ఎరువులు 50 కిలోల కట్ట రు. 200 లకు దొరుకుతున్నది.

బ్లాక్‌లో కొన్న ఎరువులను బిల్లులు లేవనే సాకుతో పోలీసులు రైతులను అటకాయించి డబ్బు తీసుకొని వదలివేస్తున్నారట.

భవనాలకు ప్రారంభోత్సవం

నరసరావుపేట, సెప్టెంబరు 25— ఇటీవల స్థానిక ఎ. బి. ఎం. వెస్ట్ కాంపౌండులో శ్రీమతి జాయిస్ ఎం. స్కాట్ అధ్యక్షతన సభ జరిగినది.

సభకు ముందు నూతన జీవిత విద్యా కేంద్రం ఉపయోగార్థం నిర్మించిన చార్లెస్ మెమోరియల్ సభా మందిరం వస్త్రవిక్రయశాల భవనాలకు గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య ప్రారంభోత్సవం చేశారు.

సభలో రెవరెండ్ కె. సి. జార్జి, శ్రీ పి. సదానందం, శ్రీ చుండూరు అనంతకవి, డాక్టరు జి.ఎ. ఆనందరావు తదితర బిషప్టు చర్చి పెద్దలు పాల్గొనారు.

వార్డు హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని శ్రీమతి జి. ప్రభావతి వందనసమర్పణ చేశారు. శ్రీ కె. ఆనందం, శ్రీ జె.ఎం. ప్రకాశరావు ప్రార్థనలు చేశారు. శ్రీ ఎస్. బెంజిమిన్ కలెక్టరుకు వినతిపత్రాన్ని సమర్పించారు.

కలెక్టరు శ్రీ చంద్రయ్య అనాథ బిడ్డలకు క్రైస్తవ సంస్థ చేస్తున్న సేవలను క్రైస్తవ మిషనరీలు విద్యావిప్పుడ్డికి చేసిన కృషిని ప్రశంసించారు.

బియ్యం పంపిణీ

రైస్ మిల్లర్ల వితరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, సెప్టెంబరు 25— "వినాయక చవితి" పండుగ సందర్భంగా తహశీల్దారు శ్రీ టి. నరసయ్య అధ్యక్షత మేరకు పట్టణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు పేదలకు ఉచితంగా ఆరు కిలోల బియ్యాన్ని తాలూకా ఆఫీసు ఆవరణలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శ్రీ డి. జగన్నాథరావు పర్యవేక్షణలో కార్డులు లేని పేదలకు ఉచితంగా పంపిణీచేశారు.

పండుగ సందర్భంగా పిల్లలందరికీ చాక్ డిలేటు అనుగుగా బియ్యం పడి పిల్లలు చేశారు.

భారత కమ్యూనిస్టు పార్టీ నరసరావుపేట శాఖ ఆధ్వర్యంలో నాగార్జున రైస్ మిల్ వారిపేట ఎదుట ధర్నా పెట్టి తీతల ఉద్యమం సందర్భంగా స్థానిక నాగార్జున రైస్ మిల్ వారిపేట ఎదుట ధర్నా పెట్టి తీతల ఉద్యమం సందర్భంగా

మద్దిపాడులో డిటోనేటర్ ప్రేలుడు

యువకునికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాదు, సెప్టెంబరు 25— గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకాకు చెందిన మద్దిపాడు గ్రామంలో ఇటీవల డిటోనేటర్ ఒకటి ప్రేలడంవల్ల షేక్ సలీంసాహెబ్ అనే యువకుడు గాయపడ్డాడు. అతడిని గుంటూరు ఆసుపత్రిలో చేర్చారు.

ఆ రోజు ఉదయం తన ఇంటి ముందు శుభ్రం చేసుకుంటుండగా పెంటకుప్ప వద్ద ఒక ఇనుపముక్క కన్పించిందట. అతడు దానిని తొలిత్తు అనుకుని రాయితో పగులగొట్టగా అది ప్రేలినట్లు తెలుస్తున్నది.

రెండు సంవత్సరాల క్రితం అక్కడ శ్మశాన వాటికకు గోడ కట్టేటప్పుడు రాళ్ళను పగులగొట్టేందుకు డిటోనేటర్లను ఉపయోగించారట. అందులో ఇది ఒకటని అనుకుంటున్నారు.

శ్రీ డి.వి.ఆర్.బి. రాజు

అన్నవరం దేవస్థానం పాలకవర్గం అధ్యక్షునిగా ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తుని, సెప్టెంబరు 25— తూర్పుగోదావరి జిల్లా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి దేవస్థానం ధర్మకర్తల సంఘానికి కోలంకకు చెందినప్రముఖులు శ్రీ దంతులూరి వెంకట రామభద్రరాజు చైర్మన్‌గా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయారు.

శ్రీ కర్ర సూర్యనారాయణరెడ్డి ఈ పేరును ప్రతిపాదించగా శ్రీ వై. పి. నరసింహారావు బలపరిచారు. కాకినాడ దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనరు శ్రీ డి. నరసింహారావు ఎన్నికను జరిపారు.

శ్రీ రామభద్రరాజు దేవస్థానం ఉద్యోగుల కోఆపరేటివ్ సొసైటీకి ప్రారంభోత్సవం చేశారు.

ధర్మకర్తల ప్రథమ సమావేశం వచ్చే నెల పదవ తేదీన అన్నవరంలో జరుగుతుంది.

మహబూబ్‌నగరు జిల్లా జనాభా లెక్కల గ్రంథం విడుదల

హైదరాబాదు, సెప్టెంబరు 25— జనాభా లెక్కల విభాగం డైరెక్టర్ శ్రీ టి. వేదాంతం ఇటీవల మహబూబ్‌నగర్‌లో ఆ జిల్లా జనాభాను వివరించే చిన్నపుస్తకం ఒకటి విడుదల చేశారు.

మహబూబ్‌నగర్ జిల్లా మొత్తం జనాభా 1,932,08.2 రాష్ట్రం మొత్తంమీద జనాభా దృష్ట్యా ఆ జిల్లాకు 12 వ స్థానం లభించింది. అయితే వైశాల్యం దృష్ట్యా రాష్ట్రంలో ఈ జిల్లాకు మూడవ స్థానం వున్నది. మహబూబ్‌నగర్ జిల్లా వైశాల్యం 18,410.0 చదరపు కిలోమీటర్లు. రాష్ట్ర వైశాల్యంలో ఇది 6.66 శాతం జనసాంద్రత చదరపు కిలోమీటర్‌కు 105వరకు వున్నది.

ఈ దస్తావేజులో ఈ జిల్లాజనాభా పెరుగుదల రేటు ఎక్కువగావున్నది. దానినిబట్టి వచ్చే కొద్ది దశాబ్దాలలో ఇక్కడజనసాంద్రత మరింత ఎక్కువకాగలదని భావించబడుతున్నది.

10 వేల మందికి ఎక్కువ జనాభావున్న గ్రామం ఒక్కటి కూడాలేదు. మహబూబ్‌నగర్ తాలూకాలోని చేతర్లపల్లి జిల్లా మొత్తం మీద చిన్నగ్రామం. ఈగ్రామంలో వున్నది ఇద్దరే. ఆ జిల్లా మొత్తం మీద పెద్దగ్రామమైన అయిజా గ్రామం జనాభా 9,488. ఈ జిల్లాలో 11వట్టణాలువున్నాయి. అన్నిటిలోకి చిన్నపట్టణం శ్రీశైలం ప్రాజెక్టు ప్రాంతంలోని వనపర్తి. ఇక్కడ వాతావరణం చాలా బాగుంటుంది.

కనుక దేనంగి విశ్రాంతి కేంద్రంగా దానిని అభివృద్ధి పరచడానికి ఎక్కువ అవకాశాలు వున్నాయి. ఈ జిల్లా మొత్తంమీద అక్షరాస్యుల సంఖ్య 15.6 శాతం వరకు వుంటుంది.

కృష్ణ-విజయనిర్మల అభిమాన సంఘం స్థాపన

హిందూపురం, సెప్టెంబరు 25— ఇక్కడకు అలుదు మైళ్ళ దూరాన దుబ్బుకూరులో ఇటీవల నటులు కృష్ణ-విజయనిర్మల అభిమాన సంఘాన్ని ఈ కింది కార్యవర్గంలో ఏర్పరచారు:

అధ్యక్షులు: శ్రీ పి.వి. సుబ్బయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ సి. సుబ్బయ్య, కార్యదర్శి: శ్రీ సి. గోవిందప్ప, కోశాధికారి: శ్రీ పి.వి. సుబ్బయ్య.

"ఆహారసమస్య పరిష్కారం కాదు"

మంత్రివర్గ విస్తరణపై శ్రీ సి.వి.కె. రావు వ్యాఖ్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 25— రాష్ట్ర మంత్రివర్గంలోకి 10 మంది కొత్తమంత్రులను చేర్చుకోవడంవల్ల రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆహారసమస్యపంటి తీవ్రసమస్యలు పరిష్కారంకావని, ప్రజలను పని దొరకదని పీపుల్స్ వ్యాన్‌గార్డు ప్రచురించినదని, శాసనసభ్యుడు శ్రీ సి. వి. కె. రావు మొన్న ఒక పత్రికా ప్రకటనలో వ్యాఖ్యానించాడు.

నిత్యావసర వస్తువుల బొంగు నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, ఆర్థిక అరాజకం, అవినీతి రాష్ట్రంలో తాండవిస్తున్నాయని, సమైక్య ప్రతిపత్తి, ప్రజల సంఘటిత శక్తితో వాటిని ఎదుర్కొనాలని ఆయన అన్నాడు. ఈ పరిస్థితులను మంత్రివర్గం అర్థంచేసుకొనేటట్టు చేయగలమన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశాడు.

రాష్ట్రోద్యోగులకు కరవు భత్యం

ప్రభుత్వానికి సంఘ అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి")

హైదరాబాద్, సెప్టెంబరు 25— దరలు నూటికి పెరిగిన దృష్ట్యా ఉద్యోగులకుఅయిదవ పాలి కరవుభత్యం మంజూరు చేసి, లోగడ నుంచి అమలు జరపాలని ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీ బి. వి. రామకృష్ణారావు మొన్న ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం అందుకు అంగీకరించకపోతే, తమ న్యాయమైనహక్కుల సాధనకు ఆందోళనకు దిగక, మరో మార్గం లేదని ఆయన హెచ్చరించాడు.

తమ ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదృష్ట్యా పరిశుద్ధమైన, సమర్థమైన పరిపాలన గురించి మాట్లాడడం మోసపూరితమని శ్రీ రామకృష్ణారావు తమప్రకటనలో పేర్కొన్నారు

పండిత రామానంద శర్మకు సన్మానం

హైదరాబాదు, సెప్టెంబరు 25— దక్షిణ భారత హిందీ ప్రచారసభ ముద్రాసు వారి కార్యకర్తగా సుమారు పాతిక సంవత్సరాల పాటు దక్షిణ భారత దేశమంతటా హిందీ భాషా ప్రచారం గావించి, "దక్కనీ హిందీ" మానవత్రికకు సంపాదకులుగా పనిచేసి విరమించి ప్రస్తుతం బీహారులో నివసిస్తున్న పండిత శ్రీ రామానందశర్మ, ఆయన భార్య శ్రీమతి శ్రద్ధాదేవి ఇటీవల హైదరాబాద్ వచ్చిన సందర్భంగా వారిని దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్ర పక్షాన నూతన వస్త్రాలతో, చందన తాంబూలాదులతో సన్మానించారు.

సన్మాన సభకు ఎం. ఎల్. సి. శ్రీ వి.వి. రావువారి అధ్యక్షత వహించారు. శ్రీ బాల చంద్ర అప్టే శ్రీశర్మను పరిచయం చేశారు.

శ్రీ వారణాసి రామమూర్తి "రేణు" దేశికుడుగా శ్రీ శర్మ విశిష్టతలను ప్రస్తుతించారు. హిందీ ప్రచారక విద్యాలయం ప్రధానాచార్యులు శ్రీ పి. వెంకటాచారి శ్రీ శర్మ తమిళనాడులో చేసిన భాషా ప్రచారాన్ని ప్రశంసించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం హిందీ విభాగం అధ్యక్షులు డాక్టరు రాజకిశోర్ పాండే శ్రీ శర్మవంటి నిష్ఠావరులయిన వారి వల్లనే జాతీయదాన్యాన్ని జరిగినదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హిందీ స్పెషలాఫీసరు శ్రీ ఎం. శంకరరావు ప్రసంగిస్తూ త్వరలోనే ప్రభుత్వంలో హిందీకి న్యాయంగా రావలసిన స్థానం రాగలదని ఆశిస్తున్నామన్నారు.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్ర కార్యదర్శి శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి తెలుగు స్వాగతం పలికారు.

కర్రీ బ్రాంది

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పరకాల, సెప్టెంబరు 25— వరంగల్లు జిల్లా పరకాలకు పడమరగా మైళ్ళ దూరాన మహమ్మద్ గౌస్ పల్లెలో సకిలి పదార్థాలతో తయారు చేసిన కర్రీ బ్రాంది నింపబడి వున్న ఆరు వందల పావు సీసాలను వరంగల్లు సబ్ కలెక్టరు ఇటీవల చేసిన దాడిలో పట్టుకున్నారు.

ఈ కర్రీ బ్రాందిని తయారు చేయడానికి సంబంధం వున్నదని అనుమానించిన ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తున్నది.

కృష్ణాజిల్లా కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు

బందరు, సెప్టెంబరు 25— కృష్ణా జిల్లాలో ఏప్రిల్, ఆగస్టునెలలలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు లక్ష్యం 4890 కాగా, 4845 ఆపరేషన్లు నిర్వహించారు. ఇది 99.8 శాతం లక్ష్యాన్ని చేరుకున్నట్టు సూచిస్తున్నది. ఇవిగాక 39 లూప్‌లు ఉపయోగించడం, 66353 నిరోధ్‌లు పంపిణీ చేయడం జరిగింది.

1974-75 ద్వితీయార్థంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు ఉధృతం చేయడానికి చర్యలు తీసుకున్నారు.

బి. ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ

సమిశ్రగూడెంలో జిల్లా పరిషత్తు చైర్మన్ చే

నిడదవోలు, సెప్టెంబరు 25— పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తుచైర్మన్ శ్రీ అల్లూరి బాపిరాజు సమిశ్రగూడెం పంచాయతీ కార్యాలయం ఆవరణలో 35 వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన ప్రాథమిక పశు వైద్యశాల, గ్రంథాలయం మూడు భవనాలను ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఈ భవనాల నిర్మాణానికి పంచాయతీ సమితి 11570 రూపాయలు, సమీప గ్రామ పంచాయతీ 11500 రూపాయలు జిల్లా కలెక్టరు జిల్లా సంక్షేమం నిధినుంచి 12 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.

భవనాల ప్రారంభోత్సవానికి జిల్లా వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ ఆర్. పాండురంగారావు అధ్యక్షత వహించారు.

తరువాత పరిషత్తు చైర్మన్ శ్రీ బాపిరాజు 16 వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన సాంఘిక, సంక్షేమం పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేశారు. పాఠశాల భవనం ప్రారంభోత్సవానికి శ్రీ ముళ్ళపూడి కృష్ణారావు అధ్యక్షత వహించారు.

అనంతరం శ్రీ బాపిరాజు పాఠశాల వమీపాన ఏర్పాటైన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. సమిశ్రగూడెం సమితి బి. డి. వో వందన సమర్పణ చేశారు.

పాలకొల్లులో సినీ థియేటరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలకొల్లు, సెప్టెంబరు 25— ఇటీవల ఇక్కడ నూతనంగా నిర్మించిన "అన్నపూర్ణ" సినీ థియేటరుకు పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపిరాజు ప్రారంభోత్సవం చేశారు.

శాసనసభ్యులు శ్రీ కలిదిండి విజయ నరసింహరాజు స్విచ్ ఆన్ చేశారు.

పలువురు ప్రముఖులు థియేటర్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ పెన్మత్స సూర్యనారాయణరాజుకు తమ అభినందనలను తెలిపారు.

విశాఖపట్నంలో "పద్మశ్రీ" అక్కినేనికి అభినందన సభ

విశాఖపట్నం, సెప్టెంబరు 25— స్థానిక కంబరసాలెం ఎ. ఎస్. ఆర్. పిలిం ఫాన్స్ అసోసియేషన్‌వారు "పద్మశ్రీ" అక్కినేని నాగేశ్వరరావు 51 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఇట

"కథానాయకుని కిత్తు"లో రామారావు, వాణిశ్రీ

"సేవదాసు"

కృష్ణ సమర్పించు శ్రీ విజయకృష్ణ మూవీస్‌వారి "దేవదాసు" సినిమా స్కోప్ వర్ణచిత్రం షూటింగ్. శ్రీమతి విజయనిర్మల దర్శకత్వంలో శీఘ్రగతిన కొనసాగుతున్నది. ఈ చిత్రంలోగల మొత్తం ఆరు పాటలు రికార్డు చేశారు. ఆ ఆరు పాటలు ఆరుగురు వ్రాశారు. సంగీతదర్శకుడు రమేష్‌నాయుడు.

కృష్ణ, విజయనిర్మల, జగ్గయ్య, గుమ్మడి, సత్యనారాయణ, చంద్రమోహన్, కాంతారావు, అల్లురామలింగయ్య, మిక్కిలినేని, శ్రీధర్, పై. వి. రాజు, ప్రయాగ శాస్త్రి, ఇందుమతి, కృష్ణమోహన్, పద్మిమాల, నిర్మల, సుంతీదేవి, అయ్యవరపు, సునంద, వాడూదేవి, సూర్యకళ, మాస్టర్ వరేష్, బేబీ సుమతి మున్నగువారు నటిస్తున్నారు.

ఈ చిత్రానికి మాటలు: ఆచార్య ఆత్రేయ. పాటలు: ఆరుద్ర. సంగీతం: రమేష్‌నాయుడు. ఫొటోగ్రఫీ: వి. యస్. ఆర్. స్వామి. అక్టోబర్ చివరి వారంలో ఆంధ్రప్రదేశ్ అంతటా శ్రీ ఫిలిం్స ద్వారా విడుదల కావలసున్నది. నిర్మాత: ఎన్. రామానాయుడు.

తిరుపతి

ప్రసాద్ ఇంటర్నేషనల్ పతాకం కింద నిర్మాత శ్రీ వీరమాచనేని ప్రసాద్ సమర్పిస్తున్న దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు దర్శకత్వంలో నిర్మిస్తున్న ఈ చిత్రంలో తాజాబాబు, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, మురళీమోహన్, శేషగిరిరావు, జయసుధ, గిరిజ, నిర్మల, రాజశ్రీ ప్రధాన పాత్రలు నిర్వహిస్తున్నారు. విడుదల: త్వరలో.

ఎమ్. బాలయ్య తృతీయ కానుక

"చిల్లరి కాపురం", "నేరము - శిక్ష" చిత్రాలను ఆంధ్ర ప్రజలకు సమర్పించిన శ్రీ బాలయ్య తమ తృతీయ కానుకగా పరాశ సాంఘిక థీమ్ సెంటిమెంటల్ కథా గమనంగల చిత్రాన్ని ఇప్పుడు సమర్పిస్తున్నారు. గత రెండు చిత్రాలకు కథలను సృష్టించిన శ్రీ ఎమ్. బాలయ్య ఇప్పుడు నిర్మిస్తున్న ఈ చిత్రానికి కూడా కథను సూచించారు. ఈ చిత్ర కథకు జానియర్ సముద్రాల సంభాషణలు రాశారు. కొసరాజు, దాశరథి, దేవులపల్లి కృష్ణశాస్త్రి పాటలను వ్రాశారు. ఛాయాగ్రహణం: వి. రామచంద్రయ్య. సంగీతం: ఎస్. రాజేశ్వరరావు. లోగడ "మరపురాని తల్లి" చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీ డి. ఎస్. ప్రకాశరావు ఈ చిత్రానికి దర్శకత్వం నిర్వహిస్తున్నారు.

బాలయ్య, చంద్రమోహన్, రావుగోపాలరావు, మిక్కిలినేని, రాజకోటయ్యరావు, సాక్షిరంగారావు, మోదుపూరి సత్యం, రవి బుమార్, ప్రభ, రొజారమణి, వంకరటింటి మున్నగు నటీనటులు నటిస్తున్న ఈ చిత్రంలో నూతన నటుడు సత్యేంద్రబహదూర్ పరిచయం కావున్నాడు.

ఈ చిత్రాన్ని మూడు మాసాలలో పూర్తి చేసి, 1974 డిసెంబరులో శ్రీ ఫిలింస్ ద్వారా విడుదల చేయాలని ఈ చిత్ర నిర్మాతలు శ్రీ ఎ. సూర్యనారాయణ, శ్రీ ఎం. వెంకట్రావులు సంకల్పించారు.

"చక్రవాకం"లో వాణిశ్రీ

"చక్రవాకం"

సురేష్ మూవీస్‌వారి "చక్రవాకం" సెప్టెంబర్ 27వ తేదీన విడుదల కానున్నది. శ్రీ వి. మధుసూదనరావు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శోభన్‌బాబు, వాణిశ్రీ, ఎస్. వి. రంగారావు, అంజలి, పద్మనాభం, రాజబాబు ప్రభృత అగ్రశ్రేణి తారాగణం నటించారు. ఈ ఈస్ట్‌మన్‌కలర్ చిత్రానికి అరికెపూడి (కోమారి) కౌసల్యాదేవి రచించిన కథ ఆధారంగా, ఆచార్య ఆత్రేయ సంభాషణలు వ్రాశారు. సంగీతం కె. వి. మహదేవన్, నిర్మాత: డి. రామానాయుడు రిలీజ్ సమయము.

హారతి

ఊర్వశి శారదకు మరొక ఉత్తమపాత్ర హారతి. మరోసారి ఊర్వశి ఓడిపోనందుకో గల స్థాయిలో నటించిన చిత్రం హారతి. ప్రఖ్యాత నవలా రచయిత డాక్టర్ కొమ్మూరి వేణుగోపాలరావు నవలకు అనుసరణ కల్పన. నిర్మాత-ఎమ్. చంద్రశేఖర్, బండి కృష్ణారావు సమర్పిస్తున్న ఈ చిత్రానికి దర్శకత్వం లక్ష్మీదీపక్. సంగీతం చక్రవర్తి. హోల్‌డిస్ట్రిబ్యూటర్స్- అనిల్ ప్రసాద్ ఎంటర్‌ప్రైజెస్.

చిత్రజ్యోతి

వాణి దొంగలరాణి

వాణిగారు, రాణిగారు జయంతి ద్విపాత్రాభినయంతో పాటు కొత్త నటులు గంగాధర్, బాలకృష్ణ, హరం, జయసుధ హరి మున్నగు వారితో సహోదయా ఆర్ట్‌మూవీస్ ఆమంచర్ల శేషగిరిరావు దర్శకత్వంలో నిర్మించిన చిత్రమిది. సంగీతం టి. చలపతిరావు, కిరణ్ పిక్చర్స్ ద్వారా ఆంధ్రలో అక్టోబర్ నాలుగున విడుదల.

నిత్యసుమంగళి

జయంతి, విజయలలిత, నాగభూషణం, కృష్ణంరాజు, రాజబాబు, అల్లా జగన్నాథరావు, హీరావెంకటేశ్వరరావు, శ్యామల మున్నగు వారితో సత్యశ్రీ ప్రొడక్షన్స్ సమర్పించిన నిత్యసుమంగళి చిత్రాన్ని ఆర్కో మూవీస్ ఫిలింస్ ఆంధ్రలోను, ఓజస్ శ్రీ సీడెడ్‌లోను, సత్యశ్రీ ఎంటర్‌ప్రైజెస్ నైజాంలోను అక్టోబర్ 4న విడుదల చేస్తున్నారు. ఈ చిత్రానికి ఎస్. రాజేశ్వరరావు సంగీత దర్శకుడు.

"పల్లె పడుచు"లో శారద, కృష్ణంరాజు

50 మందికి పైగా ఆస్తుల జప్తును ప్రభుత్వం ఉత్తర్వు

రాబడి పన్ను ఎగవేత శేరాలపై

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— రాబడిపన్ను ఎగవేయడానికి తమ ఆస్తుల విలువలను అత్యల్పంగా చూపించినందుకు 50 మందికి చెందిన ఆస్తులను జప్తు చేసుకోవడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

రిజిస్ట్రేషన్ పత్రాలలో చూపించిన ఈ ఆస్తుల విలువ 70.96 లక్షలు. వాటి అసలు మార్కెట్ విలువ 1.4 కోట్ల రూపాయలుంటుంది.

ఇది ఇలావుండగా, ఈ విధంగా తక్కువ విలువ చూపించిన వారి ఆస్తులు జప్తు చేసుకోడానికి సంబంధించిన కేసులు 4,600 కు పైగా అయ్యాయి.

ఈ విధంగా అయిదు లక్షల విలువకు మించిన ఆస్తుల కేసులు 51 బొంబాయిలోను, 21 కలకత్తాలోను, 11 మద్రాసులోను బుక్‌చేశారు. బొంబాయిలోని వర్లీలో ఒక వ్యక్తి తన ఆస్తి విలువ అసలు 65 లక్షలుండగా, పత్రాలలో 35 లక్షలుగా చూపించాడు.

కానూరులో 5 లక్షల విలువైన ఫంప్ సెట్ల పట్టివేత

కాన్పూరు, సెప్టెంబరు 25— అకౌంట్లు లేకుండా అనధికారంగా నిల్వవుంచిన 5 లక్షల విలువైన డీసెల్ ఇంజన్లు, పంపు సెట్లను అధికారులు పన్ను అధికారులు నిన్న ఇక్కడ ఒక కంపెనీ గిడ్డంగి నుంచి పట్టుకున్నారు.

సల్లమందు స్వాధీనం

భోపాల్, సెప్టెంబరు 25— ఇక్కడకు సమీపంలోని బైగార్ గ్రామంవద్ద ఎక్సైజు అధికారులు గత రాత్రి ఒక వాహనంలో లక్ష రూపాయల విలువైన 45.5 కిలోల సల్లమందును స్వాధీనం చేసుకున్నారు.

పురాతన కళాఖండాల స్మగ్లరు అరెస్టు

ఢిల్లీ, సెప్టెంబరు 25— దేశంలో పురాతన కళాఖండాల వ్యాపారిగా పేరొందిన బాలిరాం శర్మను ఢిల్లీ క్రైం బ్రాంచి పోలీసులు నిన్న అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేశారు.

మన దేశంనుంచి విదేశాలకు తెస్తున్న పురాతన విగ్రహాలు అక్రమంగా రవాణా చేయడంలో ఇతని పాత్ర ప్రముఖమైనదని పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.

బంకూరా జిల్లాలో 200 ఆకలిచావులు

మార్క్సిస్టు నాయకుని ఆరోపణ

కలకత్తా, సెప్టెంబరు 25— బంకూరా జిల్లాలో ప్రస్తుతంవున్న దుర్భిక్షం కారణంగా 200 ఆకలి చావులు సంభవించాయని తనకు సమాచారం అందినట్టు మార్క్సిస్టు నాయకుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ కృష్ణచంద్ర హాల్దార్ మొన్న ఇక్కడ చెప్పాడు.

బంకూరా జిల్లాలో మూడు రోజుల పర్యటన అనంతరం ఆయన యు.ఎన్.ఐ. విలేకరితో బర్దాన్ నుంచి టెలిఫోన్‌లో మాట్లాడుతూ, పక్క సర్కారులోనే ఆహార కొరత వల్ల 28 మంది చనిపోయారని తెలిపారు.

మొత్తంమీద పరిస్థితి ఆందోళనకరంగావుందని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే గంజి కేంద్రాలు ప్రారంభించి, సహాయక చర్యలు చేపట్టకపోతే, మరి కొద్ది రోజులలో పరిస్థితి అధ్వాన్నం కాగలదని ఆయన చెప్పాడు.

ఆకలి చావులపై విభిన్న వార్తలు రావడంతో పరిస్థితి కొంత గందరగోళంగా వుంది.

దుర్భిక్షాన్ని ఎదుర్కొంటున్న 8 జిల్లాలలో ఆకలి చావుల వార్తలు అందలేదని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, జల్పాయిగురి, బంకురా జిల్లాలలో పౌష్టికాహార లోపంవల్ల కొన్ని మరణాలు సంభవించినట్టు అధికార వర్గాలు అంగీకరించాయి. కాని, ఎంతమంది చనిపోయిందీ సంఖ్య తెలియరాలేదన్నాడు.

బీహార్ మంత్రివర్గాన్ని పునర్నిర్మించాలి

శ్రీమతి గాంధికి కమ్యూనిస్టు ప్రతినిధివర్గం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— మధ్యంతర సమయంలో కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి వర్గం మొన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకుని, బీహార్ మంత్రి వర్గాన్ని తక్షణం పునర్నిర్మాణం చేయాలని కోరారు.

మంత్రివర్గాన్ని పునర్నిర్మాణం చేయకుండా, తీవ్ర దుర్భిక్షాన్ని, సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రారంభించిన ఆందోళనను రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడుతుందని వారు ప్రధానికి తెలియజేశారు.

మంత్రివర్గాన్ని పునర్నిర్మాణం చేయమనడంద్వారా శ్రీ గఫూర్‌ను తొలగించాలని కమ్యూనిస్టుపార్టీ కోరుకున్నదా! అని తరువాత విలేకరులు అడుగగా, ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన శ్రీ భూపేష్ గుప్తా అది పత్రికల ఊహ అని అన్నారు.

మంత్రివర్గం నుంచి శ్రీ గఫూర్ కోరాలని కమ్యూనిస్టు పార్టీ చాలాకాలంనుంచి కోరుతున్న విషయం తెలిసిందే.

ఆ ప్రతినిధి వర్గంలో శ్రీ యోగేంద్ర శర్మ, శ్రీ ఇంద్రజిత్ గుప్తా మిగిలిన ఆరుగురు సభ్యులు.

కాంగ్రెసు పార్టీలోని గ్రూపుల పోకడకు తొంగిచూడకుండా ప్రధానికి హెచ్చరించినట్టు శ్రీగుప్తా తెలియజేశారు. శ్రీ నారాయణ్‌తో రాజీపడేసి కాంగ్రెసులో ఒక గ్రూపు పత్తిడి చేస్తున్నట్టు వారు కనిపిస్తున్నారు. బీహార్‌లో ఉద్యమం బలపడి పోతున్నదనుకుని అభిప్రాయపడుతున్నారు. ఆ ఉద్యమాన్ని అన్ని విధాలా ఎదుర్కొనవలసి వారు కోరుతున్నారు.

ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనడానికి చేసే సహాయంపై ఆరవ ఆర్థిక కమిషన్ విధించినపరిమితిని బీహార్‌కు కేంద్రం పత్తివేయాలని వారు అన్నారు. ఆ రాష్ట్రంలోని పరిస్థితులదృష్ట్యా కేంద్రం ఉదారంగా సహాయం చేయాలన్నారు.

బహరాచ్‌లో అరు లక్షల విలువైన నగల పట్టివేత

బహరాచ్, సెప్టెంబర్ 25— రాబడి పన్ను శాఖ అధికారులు నిన్న ఇక్కడ ఒక ఇంటిపై దాడిచేసి అక్కౌంట్లలో చూపించని అరు లక్షల రూపాయల విలువైన ఆభరణాలు, నగదు, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. సెల్లు అత్యంతరహస్యమైన పత్రాలు, పుస్తకాలు కూడా ఈ దాడిలో దొరికాయి.

మాంగనీసు గనుల యజమాని అరెస్

నాగపూర్, సెప్టెంబరు 25— పది లక్షల మేరకు అదాయం పన్ను చెల్లింపకుండుటకు ప్రముఖ మాంగనీసు గనుల యజమాని సిలాబ్‌దాస్ సిరాజ్‌ను నిన్న కైలు శిక్ష విధించారు. తర్వాత అతను 50 వేల రూపాయల బెయిల్‌పై విడుదలయారు. అతని ఇంటినుంచి అధికారులు కొలుత నాలుగు లక్షల విలువైన బంగారం, నగదు స్వాధీనంచేసుకున్నారు.

గుప్తధనం వెలికి తీతకు ఏటుత్వ్వి దృఢ నిర్ణయం

కాన్పూర్, సెప్టెంబరు 25— దేశంలో సర్వత్రదాన్ని వెలికితీసి, పాటి ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడానికి ప్రభుత్వం దృఢ నిర్ణయం తీసుకొన్నదని కేంద్ర అరకాశాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి షీలా రోహటగి అన్నారు.

అదాయం పన్ను శాఖలో కిరణ జాయింటు కమిషనర్ వారి సుద్దేశించి ఆమె ప్రసంగిస్తూ చాలా రహస్యంగా నిక్షేపించిన వస్తువులు సరఫరా చేయగలిగినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టం కాగలదన్నారు.

భోపాల్‌లో నగల దుకాణాలపై దాడులు

భోపాల్, సెప్టెంబరు 25— నగర పోలీసులు, సెంట్రల్ ఎక్సైజు అధికారులు నిన్న ఇక్కడ పలు నగల దుకాణాలు, ఇళ్ళపై దాడులు జరిపి స్మగుల్డ్ సేవింగ్ బాండ్లు, ట్రాన్సిస్టర్లు, క్లాత్‌లు, బట్టలు పట్టుకున్నారు. ఈ సరుకు విలువను ప్రస్తుతం అంచనా వేస్తున్నారు.

కాశ్మీర్‌లో 61 మంది గూఢచారుల అరెస్టు

1973 జనవరినుంచి 1974 ఆగస్టు వరకు

శ్రీనగర్, సెప్టెంబరు 21— 1973 జనవరి నుంచి గత ఆగస్టు వరకు జమ్మూ-కాశ్మీర్‌లో గూఢచారి కార్యకలాపాలలో పాల్గొన్నందుకు 61 మందిని అరెస్టుచేశారు.

"శ్రీ ఫిబ్రవరిలో గిల్బర్ట్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి నిన్న అసెంబ్లీలో ఈ విషయం చెప్పారు.

అరెస్టు అయినవారిలో అమెరికన్ పాకిస్థానీలు, అమెరికా ఆక్రమిత కాశ్మీరుకు చెందినవారున్నారు. 47 మంది భారతీయులు ఆయుధ వివరించారు.

ఈ సందర్భంలో విద్రోహులనుంచి మూడు తాక్కువింట్లు, నాలు చేతిబాంబులు కూడా స్వాధీనం చేసుకొన్నట్టు ప్రభుత్వం తెలియజేసింది.

సరిహద్దు ప్రాంతాలనుంచి ఏ.కె.మి.ది మందిని పాకిస్తానీలు అపహరించినట్టు కూడా ప్రభుత్వం వివరించింది.

ప్రకటన

నేను వ్రాసిన గుజరాతీ నవల "జోగ్ సంజోగ్" సర్వ హక్కులు నాకు చెందియున్నవి. హిందీ, తెలుగు, తమిళం భాషలకు చెందిన చిత్ర నిర్మాణ హక్కులను భారతి ఇంటర్‌నేషనల్ (బొంబాయి, మద్రాసు) చిత్ర నిర్మాతలు కొనియున్నారు గాన చిత్ర నిర్మాణ హక్కులు వారికి చెందియున్నవని ఈ ప్రకటన మూలముగా అందరికీ తెలియజేయుచున్నాను.

పై తెలిపిన నా హక్కులను స్వలాభాల కోసం ఎవరయినా దుర్వినియోగం చేసిన వారిపై తగు చట్టబద్ధమైన చర్య తీసుకోబడునని ఈ ప్రకటన మూలముగా తెలియజేయుచున్నాను.

హరికిషన్ మెహతా.

బొంబాయి, 13-8-74.



ప్రశస్తంగా పనిచేయటానికి ప్రథమ స్థానం పొందినది ఎన్నుకొండి

టెక్స్‌మో



TEXMO

మోటార్ పంపుసెట్లు
మోనోబ్లాక్ సెట్లు

టెక్స్‌మో ఇండస్ట్రీస్
జ్యోతి నాంబికా మిల్స్ పోస్టు, కోయంబత్తూరు-641029
బ్రాంచి ఆఫీసు : 4-3-129, హిల్స్ స్ట్రీట్, సికిందరాబాద్-500003

ఇండో-ఇరానియన్ సంయుక్త రంగం ప్రాజెక్టు నివేదికలు

షా పర్యటన సందర్భంలో పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25— అక్టోబరు రెండున ప్రారంభమయ్యే ఇరాన్ షా, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఉర్వలలో సమర్పించేందుకు, రెండుదేశాలు సంయుక్తంగా నెలకొల్పే కొన్ని ప్రధాన ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాల నివేదికలను తయారు చేశారు.

ప్రధాని శ్రీమతి గాంధి కడచిన సంవత్సరం మే నెలలో టెహరాన్‌లో పర్యటించిన సందర్భంలో నిర్ణయించిన ప్రాజెక్టులపై ఉభయదేశాల ప్రతినిధివర్గాలు జరిపిన చర్చల అభివృద్ధిని ఇద్దరు నాయకులు సమీక్షిస్తారు.

ఉభయనాయకులు ఏరికోరిన జరిపే ప్రాజెక్టులలో కర్ణాటకలోని కుద్రేముఖ్ ఇనుప ఖనిజం ప్రాజెక్టు కూడా వున్నది. అల్యూమినియం కర్మాగారం, జాయింట్ షిప్పింగ్ కంపెనీ, ఇతర ప్రాజెక్టులు.

కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవంలో సంఘటన

హైదరాబాద్, సెప్టెంబరు 25— నేటి ఉదయం రాజభవన్‌లో ఒక ప్రక్క కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారంచేస్తూ వుండగానే అదే హాలులో ఒక స్త్రీకి గర్భస్రావమైంది.

అహ్వానితులలో ఒక గర్భవతికి నొప్పులు వచ్చాయి. ఆమెపక్కకి తీసుకొని పోవడానికి ముందే గర్భస్రావం జరిగింది.

సభలో 'గందరగోళం' జరిగింది. అయితే ప్రమాణ స్వీకారోత్సవం సజావుగా సాగిపోయింది.

అసలు ఈ సంఘటన జరిగినట్లు కొలది మందికి మాత్రమే తెలిసింది.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందానికి రష్యా మద్దతు

జనరల్ అసెంబ్లీలో గ్రోమికో ప్రకటన

న్యూయార్క్, సెప్టెంబరు 25—అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందంలోగల సమస్యలైన అవకాశాలను సద్వినియోగం చేయడానికి, ఒప్పందానికి అంగీకరించే దేశాల సంఖ్యను పెంచడానికి రష్యా పూర్తిగా అనుకూలంగా వున్నదని సమితి జనరల్ అసెంబ్లీలో సోవియెట్ ప్రతినిధి ఆండ్రి గ్రోమికో నిన్న ప్రకటించారు.

సభలో తమ విదేశాంగ విధానం గురించి ప్రసంగిస్తూ ఈ ఒప్పందం లక్ష్యం ప్రపంచ దేశాలన్నీ అంగీకరించేటట్టు చేయడం కావాలని ఆయన వివరించారు.

శాంతియుత ప్రయోజనాలకై మే 18వ తేదీన ఇండియా జరిపిన భూగర్భ అణు పరీక్షను ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని గ్రోమికో ప్రస్తావించలేదు.

అణ్వస్త్ర విస్ఫోటన జరగాలని, ఆయుధాల ఉత్పత్తికై పోటీని విరమించాలని ప్రతిపాదనలు వచ్చిన తరుణంలో ఈ అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందానికి ప్రపంచ దేశాలన్నీ కట్టుబడిపుండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆసియా గురించి ప్రస్తావిస్తూ శాంతిని పటిష్టంచేసే కృషి సత్వరమే జరిగాలని, ఇంకా ఆసియాలో పరిస్థితి క్లిష్టంగానే వున్నదని గ్రోమికో అన్నారు.

ఆసియా దేశాల రాజకీయ ఆలోచనా సరళి నానాటికి శాంతిస్థితులను సాధించే మార్గాలకోసం అన్వేషించడంతో నిండివున్నదని సోవియెట్ ప్రతినిధి పేర్కొన్నారు.

'భారత ఉపఖండంలో విదేశాల మధ్య మామూలు సంబంధాలు ఏర్పాటుచేసికొనడానికి ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లు ప్రయత్నించడంద్వారాను, హిందూమహాసముద్రాన్ని శాంతి మండలంగా రూపొందించాలన్న సంకల్పం ద్వారాను ఆసియా దేశాలు అభివృద్ధి చెందడం లేదా?' అని ఆయన ప్రశ్నించారు.

బంగ్లాదేశ్‌కు సమితిలో సభ్యత్వం లభించినందుకు ఆయన హర్షం ప్రకటించారు.

ఆసియా భద్రతకు సోవియెట్ యూనియన్ ప్రతిపాదించిన సమష్టి వ్యవస్థం గురించి ప్రస్తావించారు.

ఈ పథకంపట్ల ఆసక్తి నానాటికి పెరుగుతున్నదని, ఆసియా దేశాలు హెచ్చు సంఖ్యలో సమర్థించుతున్నవని గ్రోమికో పేర్కొన్నారు.

బీహార్‌లో వరద బీభత్సం

63 మంది మరణం

పాట్నా, సెప్టెంబరు 25—ఈ సంవత్సరం బీహార్‌లో వచ్చిన వరదల వల్ల కనీసం 63 మంది చనిపోయారు. 140 లక్షల మంది ఇబ్బందిపాలైనారు. 2,71,000 పైగా ఇళ్ళు ధ్వంసమైనట్టు అధికారవర్గాలు మొన్న ఇక్కడి తెలియజేశాయి.

202 కోట్ల రూపాయలకు పైగా పంట నష్టం కావడమే కాకుండా, సుమారు 260 పశువులు చనిపోవడమో, వరదలో కొట్టుకుపోవడమో జరిగింది.

నాలుగవసారి వచ్చిన వరదలవల్ల జరిగిన నష్టాన్ని ఇంకా పూర్తిగా అంచనా వేయలేదని ఆ వర్గాలు తెలియజేశాయి.

ఢిల్లీలో నిరసన ప్రదర్శన తేదీ మార్చుకు జయప్రకాశ్ సమ్మతి

పాట్నా, సెప్టెంబర్ 25—బీహారు అందోళనకు మద్దతుగా ఢిల్లీలో అఖిలభారత ప్రదర్శన తేదీని అక్టోబరు రెండు నుంచి అరవ తేదీకి మార్చాలన్న ప్రతిపాదనను సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆమోదించారు.

ఇరాన్ రాజు అక్టోబరు రెండు నుంచి అయిదవ తేదీ వరకు ఢిల్లీలో వుంటారని, ఆయనపట్ల గౌరవ సూచకంగా ప్రదర్శన తేదీని మార్చినట్టు ఆచార్య కృపలానీ నాయకత్వానవున్న ఢిల్లీ సంరక్షణ సమితి నిన్న ఒక ప్రకటన చేసింది.

అక్టోబర్ రెండునుంచి అయిదవ తేదీ వరకు బీహార్‌లో రైళ్ళు నడవవు కాబట్టి ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి పశ్చిమ బెంగాల్, ఒరిస్సాలనుంచి వచ్చేవారు వేరే మార్గాలద్వారా ఢిల్లీ రావాలని శ్రీ జయప్రకాశ్ సూచించారు. ఈ తేదీ మార్పువల్ల ఢిల్లీ ప్రదర్శనకు ఎట్టి అంతరాయం వుండబోదన్న ఆశాభావాన్ని శ్రీ జయప్రకాశ్ వ్యక్తంచేశారు.

అక్టోబర్ 19న రాజధానిలో బి.ఎల్.డి నిరసన ప్రదర్శన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— బీహార్‌లో సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రారంభించిన ఉద్యమానికి మద్దతుగా రాజధానిలో 19వ తేదీన నిరసన ప్రదర్శన జరపాలని భారతీయ లోక్‌దళ్ నిర్ణయించింది.

బి.ఎల్.డి. అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ నిన్న ఇక్కడ ఒక పత్రికా ప్రకటనచేస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సాంఘిక, ఆర్థిక ఇబ్బందుల జాబితాను అరోజున ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి సమర్పించనున్నట్టు తెలియజేశారు. అదేరోజున జరిగే ఒకానొక సభలో నాయకులు ప్రసంగించబోయేవని కూడా ఆయన చెప్పారు.

19వ తేదీన శ్రీమతి ఇందిరా గాంధి నగరంలో లేనివేళలో రాష్ట్రపతి పత్రి

విపణివీథి

విజయవాడ, సెప్టెంబరు 25—

మిరపకాయలు క్వింటాల్	185-00
పసుపు	200-00
కందులు	260-00
ధనియాలు	350-00
నెగిలి	235-00
పప్పులు	
కందిపప్పు	360-00
పెసరపప్పు	324-00
పెసరపప్పు	245-00
దాయమినప పప్పు	240-00
మినపప్పు	210-00
పేరు సెనగపప్పు	420-00
నూనెలు	
కొబ్బరినూనె తక్కువ	198-00
నువ్వులనూనె (వడి కిలోలు)	92-03
పేరు సెనగ నూనె	875-00
ధాన్యం	
నంబర్లు	140-00
అక్కుబళ్ళు	128-00
బియ్యం	
నంబర్లు	235-00
అక్కుబళ్ళు	205-00
చక్కెర	
మద్రాసులో	530-00
బెల్లం	
అనకాపల్లిలో ఒకటవ రకం	265-00
మూడవ రకం	215-00
తునిలో ఒకటవ రకం	210-00
" మూడవ రకం	170-00
బంగారం, వెండి	
బొంబాయి, సెప్టెంబరు 25—	
బంగారం స్టాండర్డ్	519-00
" ప్రీయిమరీ	531-00
" సావరిన్	410-00
వెండి (996)	1017-00
" (916)	908-00
మద్రాసు, సెప్టెంబర్ 25—	
బంగారం సావరిన్	410-00
వెండి కిలో	1,010-00
" పదిగ్రాములు	10-20

క్రీడాభిరామం

మెయిన్ ఉద్దాలా గోల్డ్‌కప్

పంచుకోడానికి యు. ఫోం, స్టేట్ బ్యాంకి జట్టు అంగీకృతి

హైదరాబాదు, సెప్టెంబరు 25—మెయిన్ ఉద్దాలా గోల్డ్‌కప్‌ను పంచుకోడానికి యు.ఫోం జట్టు, స్టేట్‌బ్యాంకి జట్టు అంగీకరించాయి. గత రాత్రి భారీవర్షం కారణంగా నిన్న ఆట నాల్గవ రోజు ఆడేందుకు వీలు కుదరలేదు.

ఉభయ జట్ల కెప్టెన్లు శ్రీ జైసింహ, శ్రీ హనుమంతసింగ్‌లు ట్రాఫీని పంచుకోడానికి అంగీకరించారు.

యుఫో జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 311 పరుగులు చేయగా, స్టేట్ బ్యాంకి జట్టు అయిదు వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది.

శ్రీలంక టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు

కొలంబో, సెప్టెంబర్ 25— శ్రీలంక నేషనల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ డిబుల్స్ పోటీలలో శ్రీలంక జట్టు అన్డర్, మేనర్ పెర్మాంఖోలతోపాటు భారతీయ జంట రాజేష్ ఒత్రా, నిమేష్ దేశాయిలు కూడా విజేతలని ప్రకటించారు.

ఈ రెండు జట్టుల మధ్య మొన్న రాత్రి ఆసంపూర్తిగా జరిగిన పోటీ నిన్న ఉదయం వర్షం వల్ల కొనసాగక పోవటంతో ఈ మేరకు నిర్ణయం గైకొన్నారు.

విశాఖ జిల్లా బాక్సింగ్ పోటీలు

విశాఖపట్నం, సెప్టెంబరు 25—విశాఖ జిల్లా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు సెప్టెంబరు 13 నుంచి 17వ తేదీవరకు సి.బి.ఎం. హైస్కూల్‌లో జరపాలని విశాఖపట్నం జిల్లా అమెచ్యూరు బాక్సింగ్ అసోసియేషన్ నిర్ణయించింది.

ఈ పోటీలో పాల్గొనేవారు సెప్టెంబరు 12వ తేదీ లోపుగా దరఖాస్తులు పంపాలి.

డెవిస్‌కప్ దక్షిణాఫ్రికా కైవసం కాగలదా?

బొంబాయి, సెప్టెంబరు 25—దక్షిణాఫ్రికాతో ఎ పోటీలోను పాకిస్తాన్‌ను నిర్ణయానికి ఇండియా కట్టుబడి వున్న పక్షంలో డేవిస్‌కప్ దక్షిణాఫ్రికా కైవసం కాగల అవకాశాలున్నాయి.

మరొక సెమి-ఫైనల్స్ పోటీ దక్షిణాఫ్రికా, ఇటలీ మధ్య అక్టోబరు మూడు నుంచి అయిదవ తేదీవరకు జరుగనుంది. అయితే దక్షిణాఫ్రికాతో తాము ఆడబోమని ఇటలీ కూడా ప్రకటించింది.

దంపర పై పన్ను అవసరం లేదని సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25— గనుల చట్టప్రకారం ఉపయోగించే డంపర్లను, లారీలను మోటారు వాహనాల చట్టం క్రింద రిజిస్టరుచేసే తీరాలని, అయితే పన్ను చెల్లించనక్కరలేదని సుప్రీంకోర్టు నిన్న తీర్పు చెప్పింది.

అన్నదాతకి చూడండి!

పస్తాబులోడొ పాటుసారాయి!
పస్తాబుల్లెమ్మా విప్పుసారాయి!
కొస్తా నాదెట్ట—

విడుదల
సినిటక్ ప్రైవేటు

ఛైర్మన్ చలమయ్య

3 వ వారం

మధు పిక్చర్స్

ఇంటి కోడలు

నిర్మాత: పి.మల్లికార్జునరావు దర్శకత్వం: లక్ష్మీదీపక్ శ్రీశ్రీ ఫిల్మ్స్

Printed & Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao.

రేపే విడుదలవుతున్నవి!

ఈదిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం!

విజయవాడ	అలంకార్ నవరంగ్ (ఏసి) థియేటర్ శ్రీ వెంకటేశ్వర (ఏసి) థియేటర్
గుంటూరు	శ్రీ సరస్వతి పిక్చర్ ప్యాలెస్ శ్రీ లీలామహల్
విశాఖపట్నం	నవరంగ్ థియేటర్ జోతి థియేటరు
రాజమండ్రి	ఊర్వశి థియేటరు స్వామి టాకీస్
కాకినాడ	థియేటర్ న్యూ పద్మప్రియ
వెల్లూరు	శ్రీనివాస మహల్ కనక మహల్
తెనాలి	శ్రీ రత్నా టాకీస్ అలంకార్ టాకీస్
ఏలూరు	శ్రీ గోపాలకృష్ణ టాకీస్ రమా మహల్
విజయనగరం	మినర్వా టాకీస్ లక్ష్మి సరస్వతి పిక్చర్ ప్యాలెస్
మచిలీపట్నం	కృష్ణ కిశోర్ టాకీస్ నటరాజ్ పిక్చర్ ప్యాలెస్
భీమవరం	శ్రీ వెంకట్రామా టాకీస్ పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్
గుడివాడ	శ్రీ వెంకటేశ్వర థియేటరు
శ్రీకాకుళం	మురళి టాకీస్
అనకాపల్లి	శ్రీ సత్యనారాయణ పిక్చర్ ప్యాలెస్
అమలాపురం	శ్రీ వెంకటేశ్వర డీలక్స్ థియేటర్
తణుకు	పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్
తాడేపల్లిగూడెం	శ్రీ వెంకట్రామా థియేటర్
ఒంగోలు	శ్రీనివాస డీలక్స్ థియేటరు
చీరాల	మోహన్ థియేటరు
కడప	రమేష్ థియేటరు
కర్నూలు	విక్టరి టాకీస్
అనంతపురం	శ్రీ రఘువీర టాకీస్
తిరుపతి	రామ్‌రాజ్ టాకీస్
బళ్ళారి	రాయల్ పిక్చరు ప్యాలెస్
పొద్దుటూరు	శ్రీ విజయకుమార్ పిక్చరు ప్యాలెస్
చిత్తూరు	వెంకటేశ్వర డీలక్స్ థియేటరు
హైదరాబాద్	బసంత్ మీరా (ఎయిర్ కూల్)
సికింద్రాబాద్	ప్రశాంత్ (ఎయిర్ కూల్)
వరంగల్	వసీన్
నిజామాబాద్	అశోక్

సుతేష్ మూవీస్

చక్రవాకం

ఈస్మన్‌కలర్

నిర్మాత
డి.రామానాయుడు
దర్శకత్వం
వి.మధుసూదనరావు

లిథోగ్రఫీ: ఆంధ్ర (సంటూరు) లిమిటెడ్, విద్యుత్ప్రసరణ: వెంకటరమణ పిక్చర్సు, కాకినాడ